# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శనివారం, 06 - జూలై - 2024 | సంపుటి : 16 | సంచిక : 352 | పేజీలు 08 | వెల : 6/-


# ఫార్మా రాజధానిగా హైదరాబాద్..

- వచ్చే ఐదేళ్లలో లక్ష కోట్ల మేర ఎగుమతులు
- ఫార్మాసిస్టుల పాత్ర భేష్: డిప్యూటీ సీఎం
- ఫార్మా వర్సిటీ ఏర్పాటుకు ప్రణాళిక
- ఫార్మా జోన్లతో మరింత ఉపాధి: దుద్దిళ్ల
- గ్రామీణాభివృద్ధికి సహకరించాలి: కోమటిరెడ్డి
- హైటెక్స్‌లో ఐపీసీ ఎక్స్‌పో- 24 ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"హైదరాబాద్ అంటే బిర్యానీకి మాత్రమే కాదు.. బయో ఫార్మా పరిశ్రమకూ ప్రసిద్ధి చెందింది. బిర్యానీలో మసాలాలు ఎంత కీలకమో.. బయో ఫార్మా రంగంలో కొత్త ఆవిష్కరణలు అంతే కీలకం. పరిశ్రమలకు అనుకూలమైన రాష్ట్రంగా తెలంగాణ గుర్తింపు పొందితే.. ఫార్మా రాజధానిగా హైదరాబాద్ ఖ్యాతి పొందింది. ఆరోగ్య సంరక్షణ రంగానికి ఫార్మాసిస్టులే వెన్నెముక. వారి నైపుణ్యంతో అనేక ఆరోగ్య సమస్యలకు పరిష్కారం అందిస్తున్నారు. భారతీయ ఫార్మా పరిశ్రమ అంతర్జాతీయంగా గుర్తింపు పొందడంలో వారి సహకారం మరువలేనిది" అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని హైటెక్స్ ప్రాంగణంలో శుక్రవారం ప్రారంభమైన 73వ ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్ ఎక్స్‌పో (ఐపీసీ ఎక్స్‌పో-2024)కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'రోల్ ఆఫ్ ఇండియన్ ఫార్మా ఫర్ గ్లోబల్ వెల్‌బీయింగ్' నేపథ్యంతో 3 రోజుల పాటు సదస్సు జరగనుండగా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఫార్మా శాస్త్రవేత్తలు, ఫార్మసిస్టులు, విద్యార్థులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ హైదరాబాద్‌లో అత్యంత నాణ్యమైన జనరిక్ ఔషధాలు తయారవుతున్నాయని గుర్తు చేశారు. ఆరోగ్య సవాళ్లను ఎదుర్కోవడానికి ఫార్మా పరిశ్రమ అందిస్తున్న తోడ్పాటు ప్రశంసనీయమన్నారు. ఇక్కడి శాస్త్రవేత్తలు, ఫార్మాసిస్టులు అవిశ్రాంతంగా కృషి చేయడం వల్లనే ఎన్నో వ్యాధులను దీటుగా ఎదుర్కోగలిగామన్నారు. దేశీయ అవసరాలతోపాటు అంతర్జాతీయ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తులను తీసుకురావడం అభినందనీయమన్నారు. దేశంలోని ఫార్మా ఎగుమతుల్లో 35% తెలంగాణ నుంచి ఉంటున్నాయన్నారు. వచ్చే ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయల ఎగుమతులు ఇక్కడ నుంచి జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మందికి అవసరమైన ఔషధాలను ఇక్కడి పరిశ్రమలు తయారు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఫార్మా రంగానికి ఎల్లప్పుడూ ప్రభుత్వ తోడ్పాటు ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణలో 9 నుంచి 10 ఫార్మా జోన్లు ఏర్పాటు చేయడం ద్వారా మరింత మందికి ఉపాధి కల్పించనున్నామన్నారు. ఫార్మా పరిశ్రమకు అవసరమైన సదుపాయాలూ వీటిలో ఉంటాయన్నారు. ఫార్మా రంగంలో ఏఐ వినియోగంతో అద్భుతాలు సాధించే అవకాశం ఉందన్నారు. హైదరాబాద్‌లో ఏఐ సిటీ కోసం 200 ఎకరాలు కేటాయించామన్నారు. త్వరలోనే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు కానుందని, ఐఎస్‌బీ తరహాలో దీనిని నిర్వహించనున్నారన్నారు. అంతర్జాతీయ లైఫ్‌సైన్సెస్ రంగంలో ఎదిగేందుకు వీలుగా

మిగతా 8లో..

# త్వరలో జాబ్ క్యాలెండర్


**నిరుద్యోగులకు న్యాయం జరిగేలా రూపొందిస్తాం : రేవంత్‌రెడ్డి**

**సీఎస్, ప్రజాప్రతినిధులు, విద్యార్థి నేతలతో సమావేశం**

**నిరుద్యోగులకు న్యాయం జరిగేలా రూపకల్పన: రేవంత్**

**సీఎస్, ప్రజాప్రతినిధులు, విద్యార్థి సంఘం నాయకులతో సీఎం భేటీ**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ విషయంలో కృతనిశ్చయంతో ఉన్నదని, నిరుద్యోగులకు మేలు జరిగే నిర్ణయాలే తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు, స్వార్ధపూరిత శక్తల కుట్రలకు నిరుద్యోగులు బలి కావొద్దని నిరుద్యోగులకు సూచించారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో ఇష్టారీతిన నిబంధనలు మార్చితే తలెత్తే చట్టపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందని హామీనిచ్చారు. గత ప్రభుత్వం వ్యవహరించిన విధంగా ఉద్యోగాల భర్తీ విషయంలో తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే నిరుద్యోగులకు న్యాయం జరగకపోగా ప్రస్తుతమున్న నోటిఫికేషన్లు కూడా రద్దయ్యే ప్రమాదం కూడా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రూప్-1 సహా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అంశంపై శుక్రవారం నిరుద్యోగులు నిర్వహించిన ఆందోళన నేపథ్యంలో సీఎం రేవంత్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సహా సంబంధిత అధికారులతో పాటు, పలువురు ప్రజాప్రతినిదులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో నిరుద్యోగులు లేవనెత్తిన డిమాండ్లను పరిష్కరించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలపై చర్చిం చారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం ఇప్పటికే 28,942 ఉద్యోగ నియామకాలను చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న గ్రూప్-1, 2, 3 నియామకాలకు ఉన్న కోర్టు చిక్కులన్నింటినీ అధిగమించిందని తెలిపారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం పోటీ పరీక్షలు నిర్వహించి, ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భం గా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే చర్చించి, జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయనున్నట్టు స్పష్టంచేశారు. కేంద్ర ప్రభుత్వ నియామ పరీక్షలు, వివిధ బోర్డులు నిర్వహించే పరీక్షల తో ఆటంకాలు ఏర్పడకుండా, నిరుద్యోగులకు పూర్తిన్యాయం జరిగేలా క్యాలెండర్‌ను రూపొందిస్తున్నామన్నారు. నిరుద్యోగుల విషయంలో ప్రభుత్వం కీలకంగా కసరత్తు చేస్తుంటే కొందరు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం నిరుద్యోగుల జీవితాల తో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. కొందరు చేసే కుట్రలతో నోటిఫికేషన్లలోని నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటే ఉద్యోగాలు భర్తీ చేసే ప్రక్రియ నిలిచిపోయి, నిరుద్యోగులు మరింత నష్టపోతారని స్పష్టంచేశారు.

## నిరుద్యోగుల డిమాండ్లపై చర్చ


సమావేశంలో నిరుద్యోగులు లేవనెత్తిన అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు సీఎంకు వివరించారు. ఈ మేరకు గ్రూప్-1 పరీక్ష మెయిన్స్‌కు ఒక్కో పోస్టుకు 1:50 నిష్పత్తి చొప్పున కాకుండా 1:100 చొప్పున ఎంపిక చేయాలనే డిమాండ్‌పై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం 2022లో ప్రకటించిన గ్రూప్-1 పరీక్ష పేపర్ల లీకేజీ, తప్పుడు నిర్ణయాల కారణంగా రెండు సార్లు వాయిదా పడిందని, కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుప్రీంకోర్టులో ఉన్న పలు పిటిషన్లను వెనక్కి తీసుకున్నదని అధికారులు సీఎంకు వివరించారు. పాత నోటిఫికేషన్లను రద్దు చేసి అదనంగా మరిన్ని పోస్టులతో కొత్త నోటిఫికేషన్‌ను ప్రభుత్వం జారీ చేసిందని తెలిపారు. దాదాపు 12ఏండ్ల తరువాత చేపట్టిన గ్రూప్-1 పరీక్షకు 4లక్షల మంది అభ్యర్థులు పోటీ పడ్డారని, ఇటీవలే ప్రిలిమినరీ పరీక్షను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) పకడ్బందీగా నిర్వహించిందని చెప్పారు.

మిగతా 8లో..

# సీబీఐ కోర్టులో కవితకు చుక్కెదురు..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను ట్రయల్ కోర్టు పొడిగించింది. ఆమె జ్యుడీషియల్ రిమాండ్‌ను రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు జులై 18 వరకు పొడిగించింది. సీబీఐ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్ ఈరోజుతో ముగిసింది. దీంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను కోర్టులో హాజరుపరిచారు. మద్యం పాలసీ కేసులో కవిత ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. ఈ కేసులో కవితను సీబీఐ ఏప్రిల్ 11న అరెస్ట్ చేసింది. అంతకుముందే, ఈడీ ఆమెను అరెస్ట్ చేసింది. తీహార్ జైల్లో ఉన్న కవితను ప్రశ్నించిన సీబీఐ, ఆ తర్వాత అరెస్ట్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈడీతో పాటు సీబీఐ కేసులలో కవిత చాలాకాలంగా జైల్లో ఉన్నారు. ఆమె బెయిల్ పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ కోర్టులో తిరస్కరణకు గురవుతున్నాయి.



# అడ్డగోలుగా ఇసుకరవాణా..

## మామూళ్ల మత్తులో అధికారులు..?



5లో..

# కెసిఆర్‌కు సీతక్క లీగల్ నోటీసులు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు పంపించారు. 'ఇందిరమ్మ రాజ్యం, ఇసుక రాళ్ల రాజ్యం' అంటూ పార్టీ ట్విట్టర్ అధికారిక సైట్లో బిఆర్ఎస్ పోస్టులు పెట్టింది. దానిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సీతక్క.. బిఆర్ఎస్ అకౌంట్ కావడంతో దానికి బాధ్యుడిగా ఆ పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ కు లీగల్ నోటీసులు ఇచ్చారు. తన ప్రతిష్టకు భంగం కలిగేలా సోషల్ మీడియాలో విష ప్రచారం చేయడంపై మండిపడ్డారు. నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ తక్షణమే క్షమాపణలు చెప్పాలని సీతక్క డిమాండ్ చేశారు. ఇప్పటికే పవర్ కమిషన్ నోటీసులు పట్టించుకోని కెసిఆర్, సీతక్క లీగల్ నోటీసులకు స్పందిస్తారా? అన్నది కుతూహలం కలిగిస్తోంది.

# నేడు ప్రజాభవన్‌లో ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ



**విభజన అంశాలతో పాటు విద్యుత్ సంస్థలపై చర్చ**

**10 అంశాలపై చర్చించాలని ఎజెండాతో ముందుకు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్‌రెడ్డి నేడు (శనివారం) ప్రజాభవన్ వేదికగా సాయంత్రం 6 గంటలకు సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలోనే 10 అంశాల అజెండాగా వారు ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ సమావేశంలో భాగంగా ఇరు రాష్ట్రాల ఉప ముఖ్యమంత్రులతో పాటు ఎపి నుంచి ముగ్గురు మంత్రులు అనగాని సత్యప్రసాద్, బిసి జనార్ధన్‌రెడ్డి, కందుల దుర్గేష్‌లతో పాటు తెలంగాణ నుంచి నలుగురు మంత్రులు పాల్గొనే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. వీరితో పాటు ఎపి సిఎస్, తెలంగాణ సిఎస్‌లతో పాటు ఇరు రాష్ట్రాలకు చెందిన ఆర్థిక, ఇతర శాఖల కార్యదర్శులు పాల్గొననున్నారు. ఈ సిఎంల భేటీకి సంబంధించి ప్రగతిభవన్‌లో ఇప్పటికే అధికారులు ఏర్పాట్లు చేశారు. విభజనకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న అంశాలపై వీరిద్దరూ భేటీ కావటం ఇదే తొలిసారి. మార్చి నెలలో సిఎం చొరవతో ఢిల్లీలో ఎపి భవన్‌కు సంబంధించిన విభజన వివాదం పరిష్కారమైన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన సమస్యల పరిష్కారం కోసం ఈ నెల ఆరో తేదీన భేటీ అవుదామన్న ప్రతిపాదనను ఎపి సిఎం చంద్రబాబునాయుడు ఇటీవల తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ముందుంచారు. దానికి అంగీకరించిన తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి ప్రజాభవన్ వేదికగా భేటీకి నేడు మూహూర్తం ఖరారు చేశారు.

## నీటి వాటాల జోలికి వెళ్లని ఇరు రాష్ట్రాలు

ఈ సమావేశంలో భాగంగా 10 అంశాల గురించి ఇరు రాష్ట్రాల సిఎంల భేటీలో చర్చించాలని నిర్ణయించారు. ఈ 10 అంశాల్లో భాగంగా 9,10 షెడ్యూల్‌లోని ఆస్తుల విభజన, విభజన చట్టంలో ప్రస్తావన లేని సంస్థల విభజన, ఎపిఎస్ఎఫ్‌సి, విద్యుత్ బకాయిలు, ఉద్యోగుల మార్పిడి, వృత్తిపన్ను పంపకం, హైదరాబాద్‌లోని భవనాల తిరిగి అప్పగింత, ఉమ్మడి సంస్థల వ్యయాల తిరిగి చెల్లింపు అంశాలపై చర్చించే అవకాశం ఉంది. ఈ కీలక భేటీలో నీటి వాటాల జోలికి వెళ్లవద్దని ఇరు ప్రభుత్వాలు నిర్ణయించినట్టుగా సమాచారం.

**రూ.24 వేల కోట్లు ఎపి ప్రభుత్వం నుంచి..**

ఈ సందర్భంగా ప్రధానంగా షెడ్యూల్ 9, షెడ్యూల్ 10లో ఉన్న సంస్థల విభజన అంశాలతో

మిగతా 8లో..

TIMES OF VARTHA (06-07-24)FF_times of varha main (13-2).qxd 7/6/2024 6:14 AM Page 2





# అంకోల్ తాండ గ్రామంలో అల్లూరి సీతారామరాజు 126వ జయంతి మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురేళ్లబాద్ మండలంలోని అంకోల్ తండా లో ప్రభుత్వ గిరిజన ఉన్నత పాఠశాలలో నెహ్రూ యూవ కేంద్రం, సేవా సంఘ్ ఫ్రెండ్స్ యూత్ వారి ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నెహ్రూ యూవ కేంద్ర వలేంటిర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ 1898 జులై 4 నాడు జన్మించిన అడవి బిడ్డ అల్లూరి సీతారామరాజు భారత మాత ద్రాసయ్య శృంఖలను తెంచినటువంటి మహావిరుల్లలో సీత రామరాజు ఒకరు బ్రిటిష్ వలసపాలకులకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటు చేసి ఎదురునిలిచిన మన్యం వీరుడు .అల్లూరి సీతారామరాజు ను చంపడం కోసం బ్రిటిష్ ప్రభుత్వం 1922 లో 10000 వేల రూ నజరానా కూడా ప్రకటించింది అప్పటి నుంచి 2 సం ల తరువాత 1924 మే 7 నాడు బ్రిటిష్ ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు ను చెట్టుకు కట్టేసి కాల్చిచంపడం జరిగింది. కేవలం 26 సం వయస్సులో భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం కోసం ప్రాణత్యాగం చేసిన విరుడికి ఈ దేశం ఎప్పుడు మర్చిపోకూడదు అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బల్ రాజ్ ,దొండబ,కల్పన,శంరావ్ , యూత్ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఎంపీ సురేష్ షెట్కర్ ను సత్కరించిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ ను శుక్రవారం టిపిసిసి సభ్యులు రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన గెలుపు కొరకు కాసుల బాలరాజ్ రెండు నియోజకవర్గాల్లో విశేష కృషి చేశారని తెలిపారు. ఆయన చేసిన మేలును ఎన్నటికీ మర్చిపోనని, తన వంతు గా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి, తన శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.


# ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కోటయ్య క్యాంప్ గ్రామస్తులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మాజీ స్పీకర్ ,మాజీ మంత్రి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని బాన్సువాడ పట్టణంలోని తన స్వగృహంలో శుక్రవారం ఉదయం కోటయ్య క్యాంప్ గ్రామానికి చెందిన అభిమానులు కలిసి పూలమాల, శాలువాతో సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం బాన్సువాడ నియోజకవర్గం నీ అభివృద్ధి వైపు నడిపిస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి వెంట తాము ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోటయ్య క్యాంప్ గ్రామస్తులు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

# పరుగు పందెంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన. జిల్లాస్థాయి పరుగు పందెం పోటీలలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల చెందిన, విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 300 మీటర్లపరుగు పందెంలో మధుప్రియ గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. మరో ఇద్దరు విద్యార్థులకు సిల్వర్ మెడల్ సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనాథ్ తెలిపారు.

# వ్యవసాయ అధికారిని పంటల ప్రదర్శన



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు మండలం లోని మల్లుపల్లి గ్రామ శివారులో రైతు చంద్రశేఖర్ రెడ్డి పంట పొలాలను మండల వ్యవసాయ అధికారిని రాధా క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా.. శుక్రవారం పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా వరి నాట్లు వేసే రైతులుకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రైతులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు చెప్పిన ప్రకారం తమ పంటలను వేసుకోవాలని, ప్రస్తుతం మండలంలోని వర్ష బావ పరిస్థితులు నెలకొని ఉన్నాయన్నారు.

# క్యాంటీన్ అక్రమాలపై విజిలెన్స్ కమిటీ వేసి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి

**క్యాంటీన్ అక్రమాలపై విజిలెన్స్ కమిటీ వేసి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి**

**కమిటీలు వేసి బెదిరించడం జరిగితే దీన్ని ఉద్యమ రూపంగా మారుస్తాం**

**జెఎన్‌టియూ విద్యార్థుల బృందం**

టైమ్స్ ఆఫ్ వార్త -కూకట్ పల్లి



ఇంచార్జ్ విసి ఆదేశాలు బె ఖాతారు గత వారం రోజులుగా జె ఎన్ టి యూ హెచ్ క్యాంటీన్ టెండర్ విషయంలో జరిగిన అక్రమాలపై నిరంతరం ఉద్యమాలు, కంప్లైంట్లు క్యాంపస్ లో నడుస్తున్నాయి.వాటి కారణంగా ఇన్చార్జి విసి క్యాంటీన్ టెండర్ ను సత్వరమే క్యాన్సిల్ చేసి కొత్త టెండర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అయినా వ్యవస్థ లోపం కారణంగా క్యాంటీన్ కాంట్రాక్టర్ ఇన్చార్జి విసి ఆదేశాలను బేకాతారు చేసి పర్మిషన్ లేని స్టాల్స్‌ను నడుపుతున్నాడు.క్యాంపస్ లో ప్రశ్నించిన విద్యార్థులను, విద్యార్థి నాయకులను కమిటీల పేర్లు మీద భయ పెట్టడం అనేది సాధారణంగా మారింది.తప్పు చేసిన వారిపై కాకుండా తప్పు ప్రశ్నించిన వారిపై కమిటీలు వేయడం ఏంటని విద్యార్థులు చెందుతున్నారు.ఇప్పటివరకు క్యాంటీన్లో జరిగిన అక్రమాలపై ఎంతోమంది ఎన్నో రెప్రెంటేషన్లు ఇచ్చినా వ్యవస్థ పట్టించుకోకపోవడం అనేది చాలా దారుణమైన విషయం.ఇలాంటివి తర్వాతి కాలంలో పునరావృతం కాకుండా చూసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. ఇప్పటికైనా క్యాంటీన్ అక్రమాలపై విజిలెన్స కమిటీ వేసి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. క్యాంటీన్లో మినిమం ఫెసిలిటీస్ లేకుండా ఫ్యాన్ లు కుర్చీలు టేబుల్స్ అలాగే కిచెన్ లో ఎటువంటి శుభ్రత పాటించకుండా వండి పెట్టడం అనేది చాలా ఇప్పుడు ఉన్న క్యాంటీన్ కాంట్రాక్టర్ ను వెంటనే పంపించేసి కొత్త కాంట్రాక్టర్ వచ్చే సమయం లోపు మినిమం ఫెసిలిటీస్ కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు. అలాగే ఈ పాత క్యాంటీన్ విషయంలో, జె ఎన్ టి యూ యూనివర్సిటీ కోల్పోయిన డబ్బులను తిరిగి శ్రీ శ్రీ క్యాంటీన్ నుంచి వసూలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. దీనివల్ల యూనివర్సిటీ పేరు స్టాండర్డ్స్ గా ఉంటుంది. ఇలాగే కమిటీలు వేసి బెదిరించడం జరిగితే దీన్ని ఉద్యమ తీవ్ర రూపం దాల్చి కార్యచరణ తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు...

# చలో టీజీపీఎస్సీ శాంతియుత ముట్టడికై రాష్ట్రవ్యాప్తంగా నడుం బిగించిన నిరుద్యోగులు విద్యార్థి సంఘం నాయకులు

**విద్యార్థి సంఘ నాయకులను అరెస్టుచేయడం**

**అప్రాజస్వామ్యమైన చర్య టిఎస్‌పి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



టి జీ పీఎస్సీ శాంతియుత ముట్టడికి బయలుదేరుతున్న విద్యార్థి సంఘాలను పోలీసు వారు అరెస్టు చేయడం సరికాదని టి ఎస్ పి తెలంగాణ స్టూడెంట్ పరిషత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నుంచి కేవలం 6063 పోస్టులు మాత్రమే నోటిఫికేషన్ వచ్చాయన్నారు. ఇంకా ఒక లక్ష 94000 పోస్టులు భర్తీ ఏమయ్యాయి? అలాగే నిరుద్యోగులుఅడుగుతున్నటువంటి గ్రూప్ 2 గ్రూప్3 పోస్టులు పెంచడం వలన ఈ హైదరాబాదు చుట్టుపక్కల జోన్లలోనే ఎక్కువ పోస్టులు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే కాళేశ్వరం జోన్ కానీ ,చార్మినార్ జోన్ కానీ, జోగులాంబ జోన్ గాని, భద్రాద్రి గాని, వీటిలో ఎక్కడ కూడా పోస్టులు లేవు .ఈ పోస్టులన్నీ కూడా హైదరాబాద్ చుట్టుపక్కల లో ఉన్నాయి. హైదరాబాదులో ఉండే నిరుద్యోగులకు వచ్చే అవకాశం తక్కువ. అలాగే గ్రామీణ ప్రాంతాలలో ఉండే టాలెంటెడ్ నిరుద్యోగులకు వాళ్లకు రావని, అందుకనే గ్రూప్ 2 గ్రూప్ 3 పోస్టులు పెంచాలని విద్యార్థి సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ఆరోజు సోమాజిగూడ క్లబ్లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అలాగే గ్రూప్ 1 లో 1:100 మెగాడియస్ 25వేల పోస్టులు సంవత్సరకా కాలంలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేని పక్షాన నిరుద్యోగులు, విద్యార్థి సంఘాలు సాధించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మళ్లీ గద్దె దించే ప్రయత్నం చేయడానికి ఏమాత్రం ఆలోచించేది లేదని ప్రభుత్వానికి హెచ్చరించారు.

# ఎరువుల నిల్వను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు మండలంలోని జంగంపల్లి సింగిల్ విండో సొసైటీ గోదాంలో, రైతుల కోసం నిర్వహించిన ఎరువులను ఏడిఏ అపర్ణ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులకు అవసరమయ్యే అన్ని ఎరువులు అందుబాటులో ఉన్నాయని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాధా, సింగిల్ విండో సొసైటీ కార్యనిర్వాహన అధికారి రమేష్, సిబ్బంది వంశీ ఉన్నారు.

# జంగంపల్లి పారిశుద్ధ పనులను పరిశీలించిన ఎంపీడీవో



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో కొనసాగుతున్న పారిశుద్ధ పనులను ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మురికి కాల్వలలో పేరుకుపోయిన చెత్తాచెదారని యుద్ధ ప్రాతిపదికన తీసివేయించాలని, గ్రామం పంచాయతీ కార్యదర్శి గుడిసె బాబుకు సూచించారు. మురికి కాల్వల వల్ల దోమలు వృద్ధి చెంది ప్రమాదకరమైన డెంగు, మలేరియా, వ్యాధులు వస్తాయని, మురికి కాల్వను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు.

# బాన్సువాడ నుండి వింజమూరుకు సూపర్ లగ్జరీ సర్వీస్ బస్సు ను ప్రారంభించిన డిఎం సరితా దేవి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నుండి ఆంధ్ర ప్రదేశ్ లోని వింజమూరు కు కొత్త సూపర్ లగ్జరీ సర్వీస్ ను శుక్రవారం బాన్సువాడ డిపో మేనేజర్ సరిత దేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ , ఈ సర్వీస్ మధ్యానం 01:30 కి ప్రారంభమై నిజామాబాద్ , కామారెడ్డి , హైదరాబాద్ మీదుగా మాచెర్ల , కనిగిరి , పామూరు ద్వారా వింజమూరు చేరుకుంటుంది అని , బాన్సువాడ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ సర్వీస్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బాన్సువాడ పట్టణం నుండి ఆంధ్ర ప్రదేశ్ కు సర్వీస్ నడపడం వలన మండల పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు మండల కేంద్రంలోని స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో శుక్రవారం మండల వైద్యాధికారి హెమియా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనందున సీజన్ వ్యాధులు రాకుండా ముందస్తుగా విద్యార్థులకు వైద్య పరీక్షలతో పాటు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారిని సునీత, ఆరోగ్య విస్తరణ అధికారి వెంకట రమణ, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

# ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య

**"విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాల పంపిణీ."**

**తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలోనే చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు సహకరించాలి...ప్రిన్సిపాల్ సదానందం**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉచితంగా, నాణ్యమైన విద్యను పొందే అవకాశం కేవలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే అందుతుందని ఆ వైపుగా ఎస్ఎస్సి పాసైన విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని చేర్పించాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అన్నారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ లో ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులందరికీ ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందించామని అన్నారు. అలాగే కళాశాలలో చేరిన విద్యార్థులందరికీ స్కాలర్షిప్ ఉచితంగా హాస్టల్ సౌకర్యాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఇలాంటి చక్కని అవకాశాన్ని విద్యార్థులందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ కళాశాలలో అర్హత కలిగిన అధ్యాపక బృందం, అన్ని వసతులతో కూడిన విశాలమైన ప్రాంగణం ఉందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలోనే చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు సహకరించాలని కోరారు. కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులను సాధించి విద్యాపరమైన, సాంస్కృతికపరమైన అన్ని రంగాలలో ముందున్నారని, ఆ వైపుగా కళాశాల అధ్యాపక బృందం కృషి చేస్తుందని ప్రిన్సిపల్ సదానందం తెలిపారు.

TIMES OF VARTHA (06-07-24)FF_times of varha main (13-2).qxd 7/6/2024 6:14 AM Page 3





# విద్యారంగా అభివృద్ధికి సమరశీల పోరాటాలు నిర్వహించాలి

## సామాజికవేత్త మాడిశెట్టి అరుణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




విద్యా రంగ అభివృద్ధి కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని సామాజికవేత్త మాడిశెట్టి అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ( యు ఎస్ ఎఫ్ ఐ) నిజామాబాద్ జిల్లా కమిటీలో మాజీ విద్యార్థి సంఘ నాయకులు నిజామాబాద్ పట్టణ కేంద్రంలో ఉన్న ప్రెస్ క్లబ్ లో యుఎస్ఎఫ్ఐ లో చేరికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాడిశెట్టి అరుణ్ కుమార్ హాజరై వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మాడిశెట్టి అరుణ్ కుమార్ మాట్లాడుతూ యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘూలో చేరడం శుభసూచకమని, నిరంతరం విద్యారంగ సమస్యల పరిష్కారానికై నిరంతరం సమరశీల పోరాటలు నిర్వహించాల్సిన బాధ్యత వారిపై ఉందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వల్ల విద్య రోజు రోజుకు అందని ద్రాక్షలాగా మారిందని పేదవాడికి మరింత దూరం చేసేగా ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల యూపీఎస్సీ నీట్ నెట్టు లాంటి ప్రాముఖ్యత గల పరీక్ష పేపర్లు లీక్ అవ్వడం సిగ్గుచేటు అన్నారు. ఈ లీకులకు బాధ్యత వహిస్తూ నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నూతన జాతీయ విద్యా విధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రల హక్కులను హరిస్తుందని దానివల్ల దేశ సమగ్రత దెబ్బతింటుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ తీరు పట్ల రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యమించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాలకు గుర్తు చేశారు. అదేవిధంగా నీట్ పరీక్ష పై కేంద్రం తక్షణమే స్పందించి బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో ఎమ్మెల్యేల ఇళ్ళ ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. తక్షణమే యూనివర్సిటీలకు రెగ్యులర్ వీసిల నియమించాలని, ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ ఇతర పోస్టులను భర్తీ చేయాలని, నిరుద్యోగ సమస్యపై క్యాలెండర్ రిలీజ్ చేయాలని అన్నారు. విద్యార్థి సంఘ నాయకులను యువజన సంఘాల నాయకులను అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ ఏర్పాటు చేయాలని అన్నారు. ఇందులో భాగంగా నూతన జిల్లా కమిటీని అనుకున్నారు. వీరు భవిష్యత్తులో జిల్లా విద్యారంగా అభివృద్ధి కోసం ఉద్యమాలు నిర్వహించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిగా పెద్దిసూరి, జిల్లా అధ్యక్షునిగా సంజయ్ తలారే, జిల్లా సహాయ కార్యదర్శిగా నాగరాజు, మహేష్, గణేషు, జిల్లా ఉపాధ్యక్షులుగా మంగేష్ సోని ఆశీర్వాదం, కమిటీ సభ్యులుగా 25 మందిని ఎన్నుకున్నారు.

# ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య

## విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాల పంపిణీ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉచితంగా, నాణ్యమైన విద్యను పొందే అవకాశం కేవలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే అందుతుందని ఆ వైపుగా ఎస్ఎస్ స్సి పాసైన విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని చేర్పించాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అన్నారు. శుక్రవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ లో ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులందరికీ ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందించామని అన్నారు. అలాగే కళాశాలలో చేరిన విద్యార్థులందరికీ స్కాలర్షిప్, ఉచితంగా హాస్టల్ సౌకర్యాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఇలాంటి చక్కని అవకాశాన్ని విద్యార్థులందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ కళాశాలలో అర్హత కలిగిన అధ్యాపక బృందం, అన్ని వసతులతో కూడిన విశాలమైన ప్రాంగణం ఉందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలోనే చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు సహకరించాలని కోరారు. కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులను సాధించి విద్యాపరమైన, సాంస్కృతికపరమైన అన్ని రంగాలలో ముందున్నారని ఆ వైపుగా కళాశాల అధ్యాపక బృందం కృషి చేస్తుందని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలతో పాటు కళాశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి




టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

యూనియన్ బ్యాంక్ అందిస్తున్న సేవలను, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని జంగంపల్లి గ్రామ యూనియన్ బ్యాంక్ నూతన మేనేజర్ రాము చెప్పారు. శుక్రవారం బ్యాంకు నూతన మేనేజర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన రామును, మండల బి ఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ డైరెక్టర్ రవీందర్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన తోట అర్చన

టైమ్స్ ఆఫ్ వార్త - బిచ్కుంద

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు6 వ తేదీన జన్మదినం సందర్భంగా ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో "ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్" వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ను ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సతీమణి శ్రీమతి తోట అర్చన ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి వైద్య సేవలు వినియోగించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో ప్రజలకు ప్రముఖ హాస్పిటల్స్ కు చెందిన వైద్య నిపుణులచే రక్త పరీక్షలు బీపీ షుగర్ కంటి పరీక్షలు వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు మందులు ఇవ్వడం జరిగింది..శ్రీమతి అర్చన ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షించారు. వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ కులకర్ణి, అస్పత్ వార్ వినోద్ జుక్కల్ మాజీ



ఎంపీపీ వైస్ ప్రెసిడెంట్ ఉమాకాంత్ కులకర్ణి మాజీ సర్పంచ్ హనుమాన్లు'చ్కుంద మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్, పటేల్ వివిధ మండలాల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వనమహెూత్సవం లక్ష్య సాధనకు కృషి చేయాలి



## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

వనమహెూత్సవ కార్యక్రమం కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వనమహెూత్సవం కార్యక్రమంపై అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ శుక్రవారం డీ.ఎఫ్.ఓ వికాస్ మీనాలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా ప్రస్తుత 2024 సీజన్ లో ఆయా శాఖల వారీగా వనమహెూత్సవంలో భాగంగా నాటాల్సిన మొక్కలకు సంబంధించిన లక్ష్యాలను గుర్తు చేస్తూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించేలా చొరవ చూపాలని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు.

వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున విరివిగా మొక్కలు నాటాలని, దీనిని ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని, నిర్ణీత గడువు లోపు లక్ష్యం పూర్తి చేయాలని సూచించారు. లక్ష్యాల సాధన కోసం అనువైన స్థలాలను గుర్తిస్తూ, మొక్కలు నాటడంతో పాటు జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని, ఏకకాలంలో ఈ పనులు జరగాలని ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా ఖాళీ ప్రదేశాలతో పాటు, చెరువులు, కాలువ కట్టలపైనా పెద్ద ఎత్తున మొక్కలు నాటి, వాటి సంరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న మూడు వారాల్లోపు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా వంద శాతం మొక్కలు నాటించాలని గడువు విధించారు. వనమహెూత్సవ కార్యక్రమం ప్రగతి గురించి రోజు వారీగా నివేదికలు సమర్పించడంతో పాటు, వివరాలను వెంటదివెంట ఆన్ లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పచ్చదనం, పర్యావరణ పరిరక్షణతో ముడిపడిన వనమహెూత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు ప్రాధాన్యతనిస్తూ లక్ష్యాల సాధనకై పకడ్బందీ ప్రణాళికలు రూపొందించుకుని తదనుగుణంగా అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. మొక్కలు నాటే కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలని సూచించారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా కార్యక్రమాలను రూపొందించిన సమయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలను ఆహ్వానించాలని, గ్రామీణ ప్రాంతాలలో మండల ప్రత్యేక అధికారులను, పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ పాలకవర్గాల సభ్యులను భాగస్వాములు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బొగ్గు గనుల బ్లాక్ లను ప్రయివేటు పరం చెయ్యొద్దు

## సింగరేణి సంస్థకే బొగ్గు గనుల బ్లాక్ లను ఇవ్వాలి

## మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బాలానగర్ సీపీఎం పార్టీ మండల కమిటీ నుండి చలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆఫీసు కీ బయకు దేరిన కార్యకర్తలు ప్రజలు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల బ్లాక్ లను వేలం వేసి ప్రయివేటు పరం చెయ్యాలని చూస్తున్న నిర్ణయం నీ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ని కాపాడుకుందాం సింగరేణి సంస్థకే బొగ్గు గనుల బ్లాక్ లను ఇవ్వాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వం నీ హెచ్చరించారు కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి బొగ్గు గనులను ప్రయివేటు పరం చేసే ఆలోచన చేస్తే, కిషన్ రెడ్డి ఇంటిని ముట్టడి చేస్తాం తెలంగాణ లో ఎక్కడ తిరగకుండా అడ్డుకుంటాం అన్నారు బీజేపీ అంటే ఆదాని, అంబానీ మాత్రమె కాదు అని దేశ 140కోట్ల జనాభా అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యురాలు ఏ. విజయ, లక్ష్మీ, మైమద, రెజియా తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలునాటే కార్యక్రమం ఒక ఉద్యమంగా చేపట్టాలి



## అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలో చేపట్టాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త సూచించారు. సారంగాపూర్ లోని ఇందూర్ అర్బన్ పార్క్ లో జిల్లా అటవీ శాఖ అధికారులు నిర్వహించిన 75వ వన మహెూత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా అటవీశాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతు పర్యావరణం అంటేనే భూమి, నీరు, గాలి, చెట్లు, జీవజంతు జాతుల రూపంలో మన చుట్టూ ఉన్న ప్రకృతి అని, ఇదే మానవ మనుగడకు, అభివృద్ధికి అవశ్యకం అని, అటువంటి పర్యావరణం మొత్తం కాలుష్యం అవుతుందని అన్నారు. హిందూ సంస్కృతి ప్రకారం సౌర శక్తిని సూర్యదేవునిగా, జలాన్ని గంగాదేవిగా కొలుస్తూ చెట్లను కూడా పూజించే సంస్కృతి మన భారత దేశంలోనే ఉందని ఆయన గుర్తు చేశారు. ఔషాద గుణాలు ఉన్న చెట్లు అరటి, రావి, తులసి, మర్రి, మామిడి, వేప వంటి చెట్లు పెరట్లో పెట్టుకొని పూజించేవాళ్ళం అని తెలుపుతూ నేడు వాటిని పూజించడానికి గుడికి వెళ్ళసిన పరిస్థితి ఉందని, కాలుష్య నివారణకు, పర్యావరణ పరిరక్షణకు ఆర్ఎస్ఎస్ వంటి సంస్థలు పెరుగుతున్న జనాభా, తరుగుతున్నా ఉత్పాదకత మానవ జాతి మనుగడకే ప్రమాదం అని స్పష్టం చేశారు. దీని ప్రభావం పర్యావరణం పై పడుతుందని 2018 సంవత్సరం ఆగస్టు 15 నుంచి 22 వరకు దేశ రాజధాని ఢిల్లీలో 10 లక్షలకు పైగ నీడనిచ్చే,



ఔషాద మొక్కలు నాటడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తల్లి పేరు మీద మొక్క నాటాలని పిలుపునిచ్చారు. పట్టణాలలో నానాటికి కాలుష్యం పెరిగిపోతుందని, భవిష్యత్ తరాల మన పిల్లలు బాగుండాలన్నా కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించాలన్న మొక్కలు నాటి వాటిని సంరక్షించడం అనేది చాలా ముఖ్యం అని ఆయన చెప్పారు. అడవులను కాపాడుకోవలిసిన బాధ్యత, చెట్లను పెంచే బాధ్యత ప్రతి పౌరుడు తీసుకున్న రోజే మనం ఈ కాలుష్యన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడుకోగలుగుతామని తెలిపారు. ఈ 75వ వన మహెూత్సవం సందర్భంగా మనం అందరం ఒక ప్రతిజ్ఞ తీసుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని వాటి సంరక్షనను ఒక ఉద్యమంలా చేపట్టి పర్యావరణాన్ని కాపాడుదాం అని పిలుపునిచ్చారు. ధర్మో రక్షతి రక్షిత అన్నట్లు వృక్షో రక్షతి రక్షిత అంటే వృక్షన్ని మనము కాపాడితే వృక్షాలు మనల్ని కాపాడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఎస్ వికాస్ మీనా, డీఎఫ్ఓ సుధాకర్, ఎఫ్ ఆర్ ఓ పద్మారావు, రాధికా, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్, బిజెపి జిల్లా ఉపఅధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రభాకర్, ఆనంద్, పవన్, హరీష్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# బిచ్కుంద సిఐ హామీ మేర

## 5న చేపట్టిన ధర్నా తాత్కాలిక విరమణ..



టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద.

బిచ్కుంద మండలంలోని ఖడ్గం, కుర్లా, హాజగుల్, గుండె నెమలి గ్రామాల నుండి మంజీరా పరివాహక ప్రాంతం నుండి అనుమతులు లేకుండా, అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని ఉద్దేశంతో, రెవెన్యూ, పోలీసులు స్పందించకపోవడంతో బారసోసియేషన్ బిచ్కుంద వారు ఐదున తలపెట్టిన నిరసన ధర్నా కార్యక్రమాన్ని బిచ్కుంద సీఐ నరేష్ ఇక ఇప్పటి నుండి ఇసుక అక్రమ రవాణా జరగదని హామీ ఇవ్వడంతో, తాత్కాలికంగా నిరసన, ధర్నా కార్యక్రమాన్ని వాయిదా వేశామని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రకాష్ పటేల్, సభ్యులు తెలిపారు..

TIMES OF VARTHA (06-07-24)FF_times of varha main (13-2).qxd 7/6/2024 6:14 AM Page 4



## ఏక్ పేడ్ మాకే నామ్



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మాండల మాదపూర్ గ్రామములోని బీజేపీ పార్టీ కార్యాలయము ముందర, మాకేనామ్ ఏక్ పేడ్(తల్లీపేరు మీద ఒక మొక్క) కార్యక్రములో భాగంగా,భారతీయ జనతా పార్టీ నాయకులు మొక్కను నాటారు.ఈ సందర్భముగా మాక్లూర్ బీజేపీ పార్టీ అధ్యక్షులు రామాత్ సురేష్ మాట్లాడుతూ,శాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని,జాతీయ భారతీయ జనతపార్టీ పిలుపు మేరకు,ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు.ప్రతి ఒకరు తల్లి పేరుమీద మొక్క నాటి పరిరక్షించాలని తెలియజేశారు. ప్రతి పౌరుడు బాత్యత వహించి ఈ చెపట్టా లనితెలియజేశారు. కార్యక్రమములో ఈయనతో పాటు బీజేపీ జిల్లా కార్యదర్శి గంగోని సంతోష్,ఓబీసీ మోర్ష అసెంబ్లీ కన్వీనర్ గంగోని వినోద్,మండల ఎస్సి మోర్చా అధ్యక్షులు రాజు,మాదపూర్ మాజీ సర్పంచ్ భోజన్న, మాక్లూర్ గ్రామానికి చెందిన తిరుమల నరేష్ గౌడ్,రాజు,ధర్మపతి,సాయిలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ 72వ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం


### అధ్యక్ష కార్యదర్శులుగా ప్రమాణస్వీకారం చేసిన విజయరావ్, గంగారెడ్డి

### ముఖ్యఅతిథిగా హాజరైన 3150 డిస్ట్రిక్ గవర్నర్ శరత్ చౌదరి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ 72వ సంవత్సర కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.స్థానిక న్యాల్కల్ రోడ్ లోని రోటరీ కమ్యూనిటీ సెంటర్లో రోటరీ క్లబ్ నిజామాబాద్ 72వ సంవత్సర నూతన కార్యవర్గంలో అధ్యక్ష కార్యదర్శులుగా బీరెల్లి విజయరావు, ఆర్. గంగారెడ్డి బాధ్యతలు స్వీకరించి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి రోటరీ జిల్లా 3150 గవర్నర్ కె. శరత్ చౌదరి ముఖ్యఅతిథిగా హాజరుకాగా,గౌరవ అతిథులుగా డిప్యూటీ గవర్నర్ ఆకుల అశోక్, ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ ధాత్రిక గౌతమ్, ప్రత్యేక అతిథిగా తాజా మాజీ జడ్పి చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు, అసిస్టెంట్ గవర్నర్ జ్ఞాన ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ శరత్ చౌదరి మాట్లాడుతూ రోటరీ అంతర్జాతీయ సంస్థ ప్రపంచంలోనే అత్యున్నత సంస్థలలో ఒకటని, ఇప్పటివరకు పోలియో నిర్మూలనలో తన వంతు సహకారం ప్రపంచానికి అందించి ప్రత్యేకత చాటుకుందని, రోటరీ సభ్యుల విరాళాలతో అనేక సేవా కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రత్యేక అతిథిగా హాజరైన దాదన్నగారి విట్టల్ రావు మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. రానున్న రోజులలో ముఖ్యంగా గ్రామస్థాయిలో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆదుకోవాలని కోరారు.గౌరవ అతిథులుగా హాజరైన ఆకుల అశోక్, టీడీజి గౌతమ్, అసిస్టెంట్ గవర్నర్ జ్ఞాన ప్రకాష్ నూతన




వర్గానికి ప్రమాణస్వీకారం చేయించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి రోటరీ ప్రతినిధులు క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఇన్నర్ విల్ జిల్లా 315 ఛైర్మన్ ప్రేమలత,ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్ష కార్యదర్శులు రూప మిట్ట, కవిత అగర్వాల్,వివిధ సంస్థల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించారు.మొదటగా మాజీ అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ వారి సహచర బృందం నూతన అధ్యక్ష కార్యదర్శులు అయిన విజయరావ్, గంగారెడ్డి,వారి కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపి రానున్న రోజులలో జిల్లాలో మంచి పేరు సంపా దించాలని ఆకాంక్షించారు.నూతన కార్యవర్గం ఇదే... అధ్యక్షులుగా బీరెల్లి విజయరావు, కార్యదర్శి ఆర్. గంగారెడ్డి, కోశాధికారి భరత్ పటేల్, సహాయ కార్యదర్శి ధీరజ్ రెడ్డి, సర్జంట్ ఆమ్స్ రమేష్ కుమార్, గోపాల్ కిరణ్, ఉపాధ్యక్షులుగా కమల్ ఈనాని, ఎన్. ప్రసన్న కుమారి, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీగా సాగర్ మలాని, డైరెక్టర్లు దర్శన్ సింగ్ సౌఖి, రాజ్కుమార్ సుబేదార్, గోవింద్ జవహర్, శ్రీకాంత్ జవహర్,పవన్ పాండే, బాబురావు,సలహాదారులుగా పిడిజి డి. గౌతమ్,బెజగం అశోక్, చిలక ప్రకాష్, రావులపల్లి జగదీశ్వర్ రావు ఉన్నారు.

## జెడ్పీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జెడ్పీ పాలక వర్గం పదవీ కాలం పూర్తి కావడంతో కలెక్టర్ ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కలెక్టర్ శుక్రవారం జిల్లా పరిషత్ కు చేరుకొని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈవో ఉష, పంచాయతీరాజ్ అధికారి శంకర్, ఇతర అధికారులు కలెక్టర్ కు స్వాగతం పలికి పుష్ప గుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు.

## సీజన్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సీజన్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి విద్య సూచించారు. శుక్రవారం బోధన్ పట్టణం రాకాసిపేటలోని పలు కాలనీలలో నర్సింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి పర్యటించారు. ప్రతి ఒక్కరు ఇళ్ల పరిసరాల్లో పరిశుభ్రతను పాటించాలని సూచించారు.ఇంటింటికి తిరిగి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.నీరు నిల్వ ఉన్నట్లయితే దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు వస్తాయని హెచ్చరించారు.

## ఎడపల్లిలో బీజేవైయం నాయకుల ముందస్తు అరెస్ట్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఉద్యోగాల పేరుతో అధికారంలోకి వచ్చి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడుతూ నిరుద్యోగులకు అండగా జులై 5న బిజెవైఎం చేపడుతున్న ఛలో టిజిపిఎస్సి భవన్ కార్యక్రమాన్ని భగ్నం చేయాలనీపహబీజేవైయం నాయకులను ముందస్తు అరెస్టు చేసారు.ఎడపల్లి పోలీసులు. ఈమేరకు ఎడపల్లి మండలానికి చెందిన పలువురు నాయకులను హైదరాబాద్ వెళ్ళకుండా ఉదయం నుండే అరెస్టులు చేసి ఎడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు.అరెస్టు అయినా వారిలో బీజేవైయం నాయకులు సృజన్, హరీష్, ప్రణయ్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## సంఘ బంధం అధ్యక్షురాలిగా దోసపాటి స్వాతి



టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె సంఘ బంధం అధ్యక్షురాలిగా దొసపాటి స్వాతి ఎన్నికైనట్లు ఏ పి యం వెంకయ్య తెలిపారు శుక్ర వారం మండల పరిధిలోని సిరికొండ గ్రామం లో సుమారు గా 47 గ్రూపులు ఉండగా ప్రతి మూడు నుంచి ఐదు సంవత్సరాల వరకు నూతన సంఘ బంధం అధ్యక్షులను ఎంపిక చేయవలసిన అవసరం ఉన్నప్పటికీ కొన్ని అనివార్య కారణాల రీత్యా పలు మార్లు వాయిదా పడటం తో గ్రామం లోని సంఘాల సభ్యుల అభిప్రాయాల తో ఎన్నికను ఏర్పాటు చేయడం తో 47 సంఘాల సభ్యుల అభిప్రాయాలు స్వీకరించిన అనంతరం ఎన్నికలో మెజారిటీ సభ్యులు దొసపాటి స్వాతి నీ అధ్యక్షురాలు గా ఉపాధ్యక్షులు గా యస్ కె మై బుబి కార్యదర్శి గా ఉప్పుల లక్ష్మి కోశాది కారి గా గంగరబోయిన లలిత సహాయ కార్యదర్శి గా రావుల ఉమ లు ఎంపిక అయినట్లు తెలిపారు ఈ కార్యక్రమం లో సి సీ లు రామ కృష్ణ శ్రీనివాస్ ఆయా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్‌గా సుభాష్ పద్మ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ యువశక్తి అధ్యక్షుడు సుభాష్ పద్మ లయన్స్ క్లబ్ జోన్ చైర్పర్సన్ గా నియమితులయ్యారు. లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ ( 320 డి ) నాగేష్ పంపాటి ఈ మేరకు శుక్రవారం అయనకు నియామకపత్రం అందజేశారు. సుభాష్ లయన్స్ క్లబ్ ఆఫ్ యువశక్తి, లయన్స్ క్లబ్ ఆఫ్ సహారా, లయన్ క్లబ్ ఆఫ్ ఇందల్వాయి క్లబ్ లకు జోన్ చైర్మన్ గా నియమితులయ్యరు. లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తరిసాననీ అయన తెలిపారు.

## ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ మానస, పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ(మోడల్) పాఠశాల ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి లు సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ(మోడల్)పాఠశాలలో శుక్రవారం బాలికల ఆరోగ్యం పై ఆరోగ్యం-పరిశుభ్రత అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాలలోని బాలికల సాధికారత కొరకు పాఠశాలలో ఏర్పాటుచేసిన గర్ల్, చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో 7, 8, 9 తరగతి చదువుతున్న బాలికలకు ఆరోగ్యం-పరిశుభ్రత అనే అంశంపై జరిగిన అవగాహన కార్యక్రమానికి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ మానస హాజరై, విద్యార్థులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుపుతూ, అదే విధంగా బాలికలను దురుద్దేశ్యంతో ముట్టుకోవడం (బ్యాడ్ టచ్) సదుద్దేశ్యంతో ముట్టుకోవడం (గుడ్ టచ్) లాంటి అంశాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ రమేష్, బాలికల సిఈసి ఇంచార్జ్ సుష్మా మాధురి, పాఠశాల ఉపాధ్యాయినీలు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.


## డిప్యూటేషన్లు నిలిపివేసేలా కృషి చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి యాజమాన్యం ఏరియాలోని కేకే ఓసిపి నుండి మణుగూరు ఏరియాకు డిప్యూటేషన్ పై బదిలీ చేయడాన్ని నిలిపివేసేలా కృషి చేయాలని ఓసిపి ఈపి ఆపరేటర్లు సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి బోర్డ్ చైర్మన్ బి జనక్ ప్రసాద్ ను కోరారు. ఈ మేరకు శుక్రవారం జనక్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఈపి ఆపరేటర్ల సమస్యలపై జనక్ ప్రసాద్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బెల్లంపల్లి రీజియన్ ఇంచార్జ్, ఐఎన్టియుసి కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, కేకే ఓసిపి పిట్ కార్యదర్శి నూనె సాంబయ్య, ఈపి ఆపరేటర్లు డి మల్లికార్జున్, జంగా నరసింహారెడ్డి, సల్ల ప్రభాకర్, గోలీ రామానుజం, ఎడ్ల సత్యనారాయణ, కుర్రె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని నిర్వీర్యం చేసే కుట్రలను మానుకోవాలి




### కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణిని నిర్వీర్యం చేసే కుట్రలను మానుకొని,సింగరేణికి కొత్తగనులు కేటాయించి, సింగరేణిని కాపాడాలని, బొగ్గు గనుల వేలం పాటలను రద్దు చేయాలని సిపిఐ, సిపిఎం, ఏఐటియుసి, సిఐటియు లతోపాటు పలు కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సిపిఐ, సిపిఎం పార్టీలతో పాటు వారి అనుబంధ కార్మిక సంఘాలైన ఏఐటీయూసీ, సిఐటియు ల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మంచిర్యాల కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి, అనంతరం ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హాజరైన వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, గతంలో దేశ జాతీయ సంపద అయిన బొగ్గును ప్రభుత్వ రంగంలో ఉండాలని జాతీయకరణ చేస్తే, నేడు బొగ్గు డిమాండ్ ఉన్నదని, ఎలాంటి అనుభవం లేని పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు కట్టబెట్టేలా కమర్షియల్ మైనింగ్ చట్టాన్ని తీసుకువచ్చి, ప్రభుత్వ రంగ సంస్థలైన కోల్ ఇండియా, సింగరేణి నిర్వీర్యం చేసేలా చూస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలు సరైనవి కాదన్నారు. వెంటనే సింగరేణికి కొత్త గనులు కేటాయించి, కాపాడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఇప్పటికే సింగరేణి తరపున వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి, బొగ్గు నిల్వలు కనుగొన్నదని, వాటికి అనుమతులు వస్తాయని ఆశతో చుట్టుపక్కల, పరిసర ప్రాంతాలకు సైతం ఖర్చు చేసినందున ఆ గనులను సింగరేణికే కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం అన్ని పార్టీలతో అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి, ప్రధానమంత్రి దగ్గరికి తీసుకువెళ్లి, సింగరేణిని కాపాడే ప్రయత్నం చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం జిల్లా ముఖ్య నాయకులతో పాటు ఏఐటీయూసీ, సిఐటియు ల జిల్లా నాయకులు, సింగరేణి శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాలోని బ్రాంచ్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




జనరల్ న్యూస్

GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
06-07-2024




## బిజెపి నాయకుని ముందస్తు అరెస్టు



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

భారతీయ జనతా పార్టీ కంటేశ్వర్ మండల ప్రెసిడెంట్ రోషన్ లాల్ బోర ను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రోషన్ లాల్ బోర మాట్లాడుతూ ఇలాంటి అక్రమాల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిరుద్యోగులకు అండగా వారి జాబ్ క్యాలెండర్లను వెంటనే విడుదల చేయాలని, తెలంగాణ ప్రభుత్వం వెంబడే మెగా డీఎస్సీ ని వెయ్యాలని, 25 వేల పోస్టులతో ప్రకటించాలని డిమాండ్లను త్వరలోనే పరిష్కరించాలని శాంతియుతంగా చలో కలెక్టరేట్ వెళ్లకుండా అర్ధరాత్రి నుంచి బిజెపి, బిజీవైఎం నాయకులు నీ మమ్మల్ని అక్రమంగా అరెస్టు చేయడం ఖండిస్తున్నాం అన్నారు. శాంతియుతంగా చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం పోలీసులను అడ్డంగా పెట్టుకుని ఆటలాడుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ అరెస్టుతో మా పోరాటాన్ని ఆపలేరని, నిరుద్యోగుల డిమాండ్లు పరిష్కరించే వరకు ఇదేవిధంగా బిజెపి, బీజేవైఎం ఆధ్వర్యంలో పోరాటం చేస్తూనే ఉంటామని తెలియజేశారు.

## పరిసరాల శుభ్రత పై గ్రామస్తులకు అవగాహన

### - ఫ్రైడే డ్రైడే నిర్వహించిన వైద్య సిబ్బంది



చంద్రుగొండ టైమ్స్ ఆఫ్ వార్త

చంద్రుగొండ మండలం గానుగపాడు గ్రామంలో ఫ్రైడే డ్రైడే వైద్య సిబ్బంది నిర్వహించారు. వర్షాకాలంలో పనికిరాని వస్తువులైన కొబ్బరి బోండాలు.ప్లాస్టిక్ బకెట్లు.నీటి తొట్లు.ప్లాస్టిక్ డ్రమ్ముల్లో వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల దోమల లార్వా వృద్ధి చెంది దోమలు వృద్ధి చెందే అవకాశం ఉంటుందని దీని ద్వారా మలేరియా,డెంగ్యూ విషజ్వరాలు వ్యాప్తి చెందుతాయని అందువల్ల ముఖ్యంగా వర్షాకాలంలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ కుటుంబ సభ్యులందరూ ఆరోగ్యంగా ఉండాలని గ్రామస్తులకు వివరించారు. అదేవిధంగా వర్షాకాలంలో సాధ్యమైనంతవరకు కాచి వడపోసిన నీళ్లను త్రాగటం ద్వారా అనారోగ్య సమస్యలు సమస్యలు తలెత్తకుండా ఉంటాయని గ్రామస్తులకు వివరించారు ఈ కార్యక్రమంలో యం.యల్. హెచ్.పి యం.డి సబిహ తన్విన్ ఏఎన్ఎం సక్కుబాయి ఆశలు జయమ్మ పాల్గొన్నారు.

## కాసర్ల కవితకు అంతర్జాతీయ బహుమతి



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కల్చరల్

ఇందూరు జిల్లా ప్రముఖ కవి డాక్టర్ కాసర్ల నరేశ్ రావు కు కెనడా దేశం నుంచి వెలువడే అంతర్జాతీయ పత్రిక "తెలుగు తల్లి" ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచస్థాయి కవితల పోటీలో బహుమతి లభించింది. ఈ మేరకు పత్రిక నిర్వాహకుల నుంచి కాసర్ల కు సమాచారం శుక్రవారం అందింది. గత మే నెలలో ఈ ప్రపంచస్థాయి కవితల పోటీకి ఆహ్వానం పలుకగా వివిధ దేశాలలో ఉండే తెలుగు కవులు 180 మంది తమ కవితలు పోటీకి పంపారు. ఈ పోటీలో డాక్టర్ కాసర్ల రచించిన "ముసలిగది" అనే కవిత మొదటి ఐదు స్థానాలలో నిలిచింది. మూడు దశాబ్దాలుగా నిజామాబాద్ సాహిత్య రంగంలో తనదైన ముద్రతో ముందుకు వెళ్తున్న కాసర్ల ఇప్పటి వరకు పది పుస్తకాలను రచించారు. వృత్తి రీత్యా తెలుగు ఉపాధ్యాయులైన కాసర్ల ప్రస్తుతం మోపాల్ మండలం లోని సిర్పూర్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్నారు. అంతర్జాతీయ కవితా బహుమతిని త్వరలో అందుకోనున్న డాక్టర్ కాసర్లను ఇందూరు కవులు వి. పి. చందన్ రావు, డాక్టర్ పింగళి గంగాధర్ రావు, రంగాచార్య, నర్సింహస్వామి, డాక్టర్ శారద, డాక్టర్ గంట్యాల, చింతల గంగా దాస్ అభినందించారు.

## బొగ్గు గనుల వేలాన్ని ఆపాలి

### నీట్ పరీక్షను మళ్ళీ నిర్వహించాలి

### సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని నిలిపివేయాలని,నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించాలని సిపిఐ(ఎం–ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బొగ్గు గనుల వేలాన్ని నిరసిస్తూ, నీట్ పై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నిజామాబాద్ నగరంలో ధర్నా చౌక్ లో వామపక్ష పార్టీలు సిపిఐ,సిపిఎం,సిపిఐ (ఎం– ఎల్ న్యూడెమోక్రసీ),సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం బొగ్గు గనులను వేలం వేస్తు ప్రైవేటీకరిస్తున్నారని, వేలాదిమంది కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని,నీట్ పరీక్ష పత్రం లీక్ చేసి 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ఎన్ టి ఏ ఏజెన్సీ చెలగాటమాడుతుందని,నీట్ పరీక్ష రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలని,ఎన్టీఏ ను రద్దు చేయాలని, రాష్ట్రాల పరిధిలో నీట్ పరీక్ష నిర్వహించాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ నగర కార్యదర్శి సుధాకర్, వామపక్షాల నాయకులు ఒమయ్య, శివ కుమార్,నూర్జహాన్, పెద్ది వెంకట్ రాములు, సర్పలింగం, ముత్తన్న, రాజేశ్వర్, కృష్ణ గౌడ్, సాయిరెడ్డి,రవి,పాల్గొన్నారు.

# మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలి

### చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

### పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ





టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మనోహత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని, మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, ఆయన తనయుడు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లు తెలిపారు. శుక్రవారం వారు నియోజకవర్గంలోని జైపూర్, భీమారం మండలాలలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమానికి హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం జైపూర్ లో ఎంపీపీ భవన నిర్మాణానికి, భీమారం మండలంలో నర్సింగాపూర్ లో 1.60 కోట్ల రూపాయలతో నిర్వహించే 5కేవి విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ కు, ఎంపీ వంశీకృష్ణ కు వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పార్లమెంట్లో ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగా వచ్చిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తో పాటు ఎమ్మెల్యే వివేక్ కు, జిల్లా నూతన కలెక్టర్ కుమార్ దీపక్ ను అన్ని విభాగాల అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జైపూర్ పాఠశాల ఆవరణంలో, నర్సింగాపూర్ లో మొక్కలు నాటారు. అనంతరం చెన్నూరు నియోజకవర్గం భీమారం సమీపంలో జోడు వాగుల వద్ద వంతెన రోడ్డు మరమ్మతుల పనులను ఎమ్మెల్యే వివేక్, ఎంపీ వంశీకృష్ణ లు పరిశీలించారు. 4 రోజుల్లో రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. జోడు వాగులు జాతీయ రహదారి 63 కు మరమ్మతులు చేసే అవకాశం ఉందని, గతంలో తాను ఎంపీగా ఉన్నప్పుడు 15 కోట్ల రూపాయలను మంజూరు చేశానని గుర్తు చేశారు. అటవీ ప్రాంతం కావడంతో అనుమతులు రావడంలేదని కాంట్రాక్టర్ చెప్పారని, కేంద్ర ప్రభుత్వం అనుమతులు లేవని టెండర్ లో నుండి తీసివేయడం జరిగిందన్నారు. మధుకాన్ కంపెనీతో మాట్లాడడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో పలు పనులను గతంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. తమ కృషితో రోడ్డు మరమ్మతులు చేయడానికి 1.08 కోట్లు మంజూరు చేయించుకున్నామని, ఇది కేవలం మరమ్మత్తుల కోసం మాత్రమే అని తెలిపారు. అదే విధంగా నియోజకవర్గంలో చాలా ప్రాంతాల్లో అటవీశాఖ అనుమతులు అవసరమని ఈవిషయమే ఢిల్లీలో మంత్రి నితిన్ గడ్కారి ని కలిసి, తొందరగా అటవీ అనుమతులు ఇప్పించాలని కోరామని,ఢిల్లీలో అటవీ శాఖ ఉన్నతాధికారులను సైతం కలసి, అనుమతులు ఇవ్వాలని కోరగా,వారు సైతం సానుకూలంగా స్పందించారని తెలిపారు. తమపై సోషల్ మీడియాలో కావాలని బురద జల్లుతున్నారని ఆరోపించారు. గతంలో ఏ నాయకులు ఇక్కడ అనుమతుల కోసం ఢిల్లీ వెళ్లి మాట్లాడింది లేదన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరమే రామకృష్ణాపూర్ పట్టణంలో వంతెన నిర్మాణ పనులు సైతం వేగవంతం చేయడం జరిగిందని,నాలుగు నెలలు బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో జాతీయ రహదారి పనులను సైతం ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్పిఐ(ఏ) జిల్లా అధ్యక్షుడిగా గుడికందుల తిరుపతి

### రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అథవాలే) జిల్లా అధ్యక్షుడిగా గుడికందుల తిరుపతి నియమితులయ్యారని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తుంగపిండి రమేష్ తెలిపారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో తుంగపిండి రమేష్ ఆధ్వర్యంలో గుడికందుల తిరుపతి తో పాటు పలువురు పార్టీలో చేరగా, వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం తిరుపతిని జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ, నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కార్యదర్శి తుంగపిండి రమేష్ కు, పార్టీ రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేయడంతోపాటు పార్టీ ఆదేశాలకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ధరంపురి శ్రీనివాస్, మామిడిపల్లి ప్రకాష్, ఎండి యాకూబ్, పులిపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తోటి ఉద్యోగికి అండగా నిలిచిన సింగరేణి సెక్యూరిటీ ఉద్యోగులు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, చికిత్స పొంది, ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటూ తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ తోట తిరుపతికి ఏరియా సింగరేణి ఎస్ అండ్ పిసి ఉద్యోగులు, ప్రైవేట్ సెక్యూరిటీ ఉద్యోగులు అండగా నిలిచారు. తిరుపతి వైద్య నిమిత్తం శుక్రవారం అందరు కలిసి సేకరించిన 104500 నగదును పట్టణంలోని ఏరియా ఎస్ అండ్ పిసి కార్యాలయంలో ఏరియా సెక్యూరిటీ అధికారి (ఎస్ఎస్ఓ) రవి చేతుల మీదుగా శుక్రవారం తోట తిరుపతి కి అందజేసి, ఔదార్యం చాటారు. ఈసందర్భంగా ఎస్ఎస్ఓ రవి మాట్లాడుతూ, పట్టణంలోని 1వ జోన్ లో నివాసం ఉంటూ, సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీగా విధులను నిర్వహిస్తూ, గత నెల విటిసి ముగించుకొని, ఇంటికి వెళ్లే క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై కాగా తలకు తీవ్ర గాయం కావడంతో, ఆపరేషన్ కు పది లక్షల రూపాయలు ఖర్చువుతుందని తెలుసుకున్న ఏరియా సింగరేణి ఎస్ అండ్ పిసి ఉద్యోగులు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు, అందరు కలిసి తిరుపతికి అండగా నిలిచి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శంకర్, సీనియర్ ఇన్స్పెక్టర్ రమేష్, జూనియర్ ఇన్స్పెక్టర్ సుధాకర్, పిట్ కార్యదర్శి సంజీవ్, రాజయ్య, సూపర్వైజర్ శ్రీకాంత్, ఎస్ అండ్ పిసి సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా ఇసుకరవాణా..

# మామూళ్ల మత్తులో అధికారులు..?

- జరిమానాతో సరిపెడుతున్న రెవెన్యూ యంత్రాంగం...
- ఇసుక స్వాధీనం చేసుకోలేని వైనం...
- అధికారుల వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు..





టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



ఇసుకను అక్రమంగా తరలించేందుకు మాఫియా అక్రమ మార్గాలను వెతుకుతోంది. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే విధంగా వాగులు వంకలు సైతం వదలకుండా ప్రమాదాలకు నిలయంగా పెద్ద గుంతలు తీసి వదిలేస్తున్నారు. అధికారులకు ప్రతి నెల అందాల్సిన ముడుపులు ముట్టజెప్పి ఎటువంటి అనుమతులు లేకుండా మాఫియా రాత్రి పగలు అనే తేడా లేకుండా కావలసిన చోటుకు ఇసుకను తరలిస్తూ అక్రమంగా విక్రయాలు జరుపుతున్నారు. నామ్ కే వాస్తే దాడులు జరుపుతూ ఇసుక వాహనాలను పట్టుకొని జరిమానా విధించి వదలివేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు నామమాత్రపు దాడులు చేస్తూ ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఎడపల్లి మండలంలోని పలు మార్గాలలో ప్రతీనిత్యం అనుమతి లేకుండా అనేక ఇసుక టిప్పర్లతో అక్రమంగా ఇసుకరవాణ జరుగుతుంది. దొరికితే దొంగ లేదంటే దర్జాగా మండల పరిది దాటొచ్చు అన్న ధైర్యం తో అక్రమ ఇసుక రవాణ యదేచ్ఛగా జరుగుతుంది. బోధన్, రెంజల్, మండలాల్లోని పలు ఇసుక పాయింట్ల నుండి రాత్రివేళ ఇసుకను ఎడపల్లి మండలంలోని పలు మార్గాల గుండా టిప్పర్ల ద్వారా నిజామాబాద్ పట్టణానికి తరలిస్తున్నారు. ఈక్రమంలో పట్టుబడ్డా తమకేమి నష్టం లేదన్న ధైర్యంతో ఇసుక అక్రమ రవాణాదారులు యదేచ్ఛగా ఇసుకరవాణా జరుపుతున్నారు. ఇందుకు రెవెన్యూ అధికారుల బలహీనతనే కారణమని చెప్పవచ్చు. వారి బలహీనత అక్రమ ఇసుక రవాణాదారులకు వరంగా మారింది. అక్రమంగా తరలుతున్న ఇసుక పట్టుబడితే దానికి రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం అధికారులు నామమాత్రపు జరిమానాలు విధించి వదిలేయడం అక్రమ ఇసుక రవాణాదారులకు వరంగా మారింది. బహిరంగ మార్కెట్ లో ఒక టిప్పర్ ఇసుక ప్రస్తుతం దాదాపు రూ. 25నుండి30 వేలకు విక్రయిస్తున్నారు. వర్షాకాలం కావడంతో ఇసుక కొరత వుందని చెప్పి 35వేల రూపాయలకు పైగా కూడా కొన్ని ప్రాంతాలలో ఇసుకను విక్రయిస్తున్నారు. అక్రమంగా రవాణా చేస్తూ ఇలా విక్రయించే ఇసుక టిప్పర్ లను అప్పుడప్పుడు పోలీసులు పట్టుకుంటున్నారు. ఇటీవల ఎడపల్లి మండలం గుండా అక్రమంగా ఇసుక రవాణ చేసే దాదాపు 6టిప్పర్లను పోలీసులు పట్టుకున్నారు. టిప్పర్లను సీజ్ చేసి తహసీల్దార్ కు అప్పగించారు. ఇలా పట్టు బడ్డ ఇసుక టిప్పర్ల కు రెవెన్యూ అధికారులు 5నుండి 7వేల రూపాయల జరిమాన విదించారు. జరిమాన విదించిన రెవెన్యూ అధికారులు నిబందనల ప్రకారం సీజ్ చేసిన ఇసుక టిప్పర్ల లో వున్న ఇసుకను స్వాదీనం చేసుకొని జరిమాన విదించి వదిలేయాలి. కాని ఇందుకు విరుద్దంగా కేవలం జరిమానాతో సరిపెట్టి ఇసుకతో సహ టిప్పర్లను వదిలేస్తున్నారు. దీంతో అక్రమ ఇసుకరవాణ దారులు పట్టు బడితే కేవలం 5 నుండి 7 వేల రూపాయల జరిమాన విదించి దర్జాగా ఇసుకతో సహ టిప్పర్లను తీసుక వెల్లవచ్చునని ధైర్యంలో యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణ చేస్తున్నారు. టిప్పర్ ఇసుక అమ్మితే రూ. 25 నుండి 30 వేలు రాగా, 5వేల రూపాయల జరిమాన కడితే ఎంపోద్ది? అనే మొక్కవోని ధైర్యంతో ఇసుక క్రమ రవాణకు పాల్పడుతున్నారు. రెవెన్యూ అధికారులు విదించే జరిమాన ఇసుక విక్రయిస్తే వారికి వచ్చే లాభంలో 25శాతం కూడా కాదు. అందుకే ఇసుక రవాణ దారులు ఇసుక అక్రమ రవాణకు జంకడంలేదు. నామ్ కే వాస్తేగా రెవెన్యూ అధికారులు జరిమాన విదించడం, సీజ్ చేసిన ఇసుకను స్వాదీనం చేసుకోక పోవడం రెవెన్యూ అధికారుల బలహీనత అనే చెప్పాలి. జరిమానతో పాటు ఇసుకను కూడా స్వాదీనం చేసుకుంటే ఇసుక రవాణదారులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. పలితంగా ఇసుక అక్రమ రవాణకు జంకుతారు. కాని రెవెన్యూ అధికారులు ఈదిశగా చర్యలు చేపట్టడంలేదు.

TIMES OF VARTHA (06-07-24)FF_times of varha main (13-2).qxd 7/6/2024 6:14 AM Page 6



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
06-07-2024



# ప్రజా సేవలోనే ఉంటాం..కార్యకర్తలకు అండగా ఉంటాం..

**కాంగ్రెస్ నాయకురాలు, పట్నం సునీతా రెడ్డి**

**కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజలకు మేలు**

**ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేందుకు కృషి చేస్తా**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

పదవిలో ఉన్న లేకున్నా ప్రజల కోసం తమ కుటుంబం పనిచేస్తుందని సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు.మల్కాజ్ గిరి ఓటర్లకు రుణపడి ఉంటామని రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ నాయకురాలు పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ గా పదవీ విరమణ చేసిన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పట్నం సునీత మహేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి రాజకీయ పనితీరు, సేవా కార్యక్రమాలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో కూడిన అంశాలతో రూపొందించిన రూపొందించిన సన్మాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా తాను పోటీ చేసిన సందర్భంగా తనకు ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రజలకు సేవలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీల అమలులో భాగంగా ప్రజలు ఎంతగానో సంతోషంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.తాము ఎప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, దిండి అరవింద్ రెడ్డి ,సంజీవరావు, మేకల మైకల్ ,చిన్న పాషా, అబ్దుల్ బాకీ, నాగమల్లేశ్వరరావు,బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ, కూకట్పల్లి నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సంధ్యారాణి, పద్మ, సుందరి, రేణుక, యమునా, పొడుగు అప్పారావు ,ఫణీంద్ర కుమార్, రంగస్వామి, మధు ,లుంగీ రాజు, రాజు ముదిరాజ్, కొమ్ము బాబు, శేషగిరిరావు, రాము, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు...

## జీపీ కార్మికుల వేతన సమస్యలను వెంటనే పరిష్కరించాలి



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలంగాణ ప్రగ శీల గ్రామపంచాయతీ వర్కర్స్ రాష్ట్ర కమిటీ లో భాగంగా జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎం. వెంకన్న మాట్లాడుతూ.గ్రామపంచాయతీ కార్మికులు,సిబ్బంది పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తుందన్నారు.నెలల తరబడి వేతనాలు రావడం లేదన్నారు.వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పంచాయతీ కార్మికులకు జీఓ నెం.60 ప్రకారం వేతనాలు పెంచాలన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రతినెల 5వ తేదీలో వేతనాలు ఇవ్వాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలన్నారు.కారోబార్,బిల్ కలెక్టర్లను సహాయ కార్య దర్శులుగా నియమించాలన్నారు.ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం అందించాలని,గ్రామపంచాయతీ కార్మికులను సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు.ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం.ముత్తన్న,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు డి.రాజేశ్వర్,జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లేష్, జిల్లా నాయకులు మురళి,సాయిరెడ్డి, గ్రామపంచాయతీ కార్మికులు సాయిలు, రాజేందర్, సుశీల,రమేష్, సాయిలు, లక్ష్మి, పోసాని, చిన్నయ్య, దేవన్న, గంగాధర్ పాల్గొన్నారు.

## సీజనల్ అంటు వ్యాధులు, శానిటేషన్, తదితర అంశాల గురించి అవగాహన



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలం లోని రైతు వేదిక లో వర్షాకాలం లో రాబోయే సీజనల్ అంటు వ్యాధులు, శానిటేషన్, పరిశుభ్రమైన తాగు నీరు, తదితర అంశాల గురించి అవగాహన కల్పించి ,తగు జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో వివరించడం జరిగింది.కార్యక్రమంలో మండల వైద్యాధికారి, హెల్త్ సూపర్వైజర్లు ,తాసిల్దార్, ఈ ఓ ఆర్ డి ,మండల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శాడిస్ట్ సాల్మన్ రాజ్ పై చర్యలు తీసుకోండి ఇంచార్జి బండి రమేష్‌కు ఎస్ఎఫ్ఏలు వినతి పత్రం



టైమ్స్ ఆఫ్ వార్త -కూకట్ పల్లి

మూసాపేట ఏఎంహెచ్ఓ సాల్మన్ రాజు వేధింపులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్.ఎఫ్.ఏ.లు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్,కి శుక్రవారం బాలానగర్ లోని పార్టీ కార్యా లయంలో వినతిపత్రం అందజేశారు విధులు నిర్వహిస్తున్న తమను వేధింపు లకు గురి చేస్తున్నారని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు రమేష్ స్పందిస్తూ సమస్యను ఉన్నతాదికారుల దృష్టి తీసుకెళ్లి ఎసఎఫ్ఏలకు తగిన న్యాయం చేస్తారని హామీ ఇచ్చారు.

## అక్రమ రవాణా చేస్తున్న గంజాయి పట్టివేత

**సుమారు గంజాయి విలువ రూ 1.50 లక్షలు**

**పోలీసుల అదుపులో నలుగురు నిందితులు**



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

అనుమానస్పదంగా ఉన్న నలుగురు వ్యక్తులు అక్రమ రవాణా చేస్తున్న గంజాయితో పట్టుబడ్డ సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం సుమారు 4:30 సమయంలో చోటుచేసుకుంది. బోనకల్ ఎస్సై కడగండ్ల మధుబాబు తన సిబ్బందితో కలిసి బోనకల్ ఫ్లైఓవర్ బ్రిడ్జి రావినూతల గ్రామం వద్దగల శ్రీలక్ష్మి వే బ్రిడ్జి వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా రావినూతల నుండి బోనకల్ వైపు వస్తున్న రెండు అనుమానాస్పద స్కూటీ లను ఆపి తనిఖీ చేయగా వారి వద్ద సుమారు 16.50 కేజీల గంజాయి పట్టుకున్నట్లు ఎస్సై మధుబాబు తెలిపారు.వెంటనే మధిర సీఐ మధు సంఘటన స్థలానికి చేరుకొని వారిని విచారించగా ఆ నలుగురు వ్యక్తులు చిట్టిప్రోలు వంశీ,ఎండ బాల వెంకట సత్యసాయి బాలాజీ,కోట జాన్ వెస్లీ ,ఆఫీసా నరసింహ హైదరాబాదుకు చెందిన వ్యక్తులుగా తెలిపారు.ఈ గంజాయిని ఒరిస్సా రాష్ట్రంలోని కిండిగూడెం నుండి హైదరాబాదుకు అక్రమ రవాణా చేస్తున్నామని తెలిపారు.వారి వద్ద ఉన్న రెండు మోటార్ సైకిల్ ,సెల్ ఫోన్లను బోనకల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న గంజాయిని మధిర సీఐ మధు పంచనామా చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తనిఖీల్లో పాల్గొన్న పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ సువర్ణ బాబు,హెడ్ కానిస్టేబుల్ కోటిరెడ్డి, కానిస్టేబుల్, ఎస్.కె ఖదీర్, కృష్ణ, పాల్గొన్నారు.

## విశ్వకర్మలకు వెయ్యి గజాల స్థలం కేటాయింపు పై ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి సానుకూలం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు పర్వతం శ్రీనివాసచారి ఆధ్వర్యంలో సంఘం గౌరవాధ్యక్షులు నగోజు రామాచారి, ప్రధాన కార్యదర్శి అందోజ్. శ్రీనివాస చారి,కోశాధికారి పోలో జు.రమేష్ చారి,ప్రచార కార్యదర్శి దార్ల.శ్రీనివాస చారి లతో కలిసి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవ్ రెడ్డి సుధీర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో శుక్రవారం కలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు పర్వతం శ్రీనివాస చారి మాట్లాడుతూ చింతలకుంట ప్రణవి గార్డెన్లో ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వకర్మల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో తన విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం విశ్వబ్రాహ్మణులకు వెయ్యి గజాల స్థలం కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని.విశ్వకర్మలకు ఇచ్చిన హామీ మేరకు వెయ్యి గజాల స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళారు.ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగిందని సంఘం అధ్యక్షులు పర్వతం శ్రీనివాస చారి తెలిపారు.త్వరలోనే విశ్వబ్రాహ్మణుల కల సాకారం ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు.

## రేపు జిల్లా రెజ్లింగ్ క్రీడాకారుల ఎంపికలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా మ్యాట్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7న జిల్లాస్థాయి రెజ్లింగ్ ఎంపికలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి దేవేందర్ తెలిపారు. ఈ ఎంపికలు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల డి ఎస్ ఏ స్విమ్మింగ్ పూల్ ప్రాంగణంలో గల రెజ్లింగ్ హాల్ లో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. ఇందులో అండర్ 23 రెజ్లింగ్ పురుషుల ఫ్రీ స్టైల్,గ్రికోరోమన్ ఈవెంట్లలో ఎంపికలు ప్రక్రియ జరుగుతుందన్నారు. అదేవిధంగా మహిళల ఫ్రీ స్టైల్ విభాగాల ఎంపిక ఉంటాయన్నారు. కావున ఆసక్తిగల రెజ్లింగ్ క్రీడాకారులు ఎంపికలకు హాజరుకావాలని కోరారు.వెయిట్ కేటగిరీల వివరాలు..పురుషుల ఫ్రీ స్టైల్ విభాగంలో 57, 61, 65, 70, 74, 79, 86, 92 వెయిట్ కేటగిరి లో ఎంపికలు ఉంటాయన్నారు. అదేవిధంగా గ్రీకో రోమన్ విభాగంలో 55, 60, 63, 67, 72, 77, 82, 87, 97, 130 వెయిట్ కేటగిరీలలో ఎంపికల ప్రక్రియ జరుగుతుందన్నారు. అదేవిధంగా ఉమెన్ ఫ్రీ స్టైల్ విభాగంలో 50, 53, 55, 57, 59, 62, 65, 68, 72, 76 వ్యక్తిగత శరీరబరు కేటగిరీలలో ఎంపికలు ఉంటాయన్నారు. ఈ ఎంపికల్లో పాల్గొనేవారు 2001 నుంచి 2004 మధ్య జన్మించిన వారు అదేవిధంగా 2005, 2006 సంవత్సరంలో జన్మించిన వారి మెడికల్ సర్టిఫికెట్ ఉన్నవారు అర్హులన్నారు. దీంతోపాటు ఆధార్ కార్డు పదవ తరగతి మేము బర్త్ సర్టిఫికెట్ వెంటర్ తీసుకుని రావాలని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన రెజ్లర్లు ఈనెల 14న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామన్నారు. మిగతా వివరాల కోసం 9550358444 నంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





నేడు హైదరాబాద్ లో జరగనున్న నిరుద్యోగుల మహాధర్నాని సాకుగా చూపిస్తూ, విద్యార్థి,యువజన నాయకులందరినీ అక్రమంగా ముందస్తు అరెస్ట్ చేయడం నీచమైన చర్య అని, దీనిని ఐక్య విద్యార్థి,యువజన సంఘాల తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని విద్యార్థి యువజన సంఘాల నాయకులు తెలిపారు జిల్లాలోని బెల్లంపల్లి పట్టణం మందమరి పట్టణంలో నిరుద్యోగుల మహా ధర్నాకు వెళ్తున్నారని పలువురు విద్యార్థి యువజన సంఘాల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి, యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ, విద్యార్థులు,నిరుద్యోగ యువత ఒక ధర్నా పెడితే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇంత భయపడుతున్నాడా అని సందేహాలు కలుగుతున్నాయన్నారు. ఇలాంటి చర్యలు రేవంత్ రెడ్డి సర్కార్ చేయడం ఇప్పటికైనా మానుకోవాలని సూచించారు. విద్యార్థులతో ఆటలాడితే ఎలా ఉంటుందో కేసీఆర్ అధికారం దింపి చూపెట్టామని, ఇకనైనా ఇటువంటి చర్యలను ఆపకపోతే, అదేగతి రేవంత్ రెడ్డి సర్కారు సైతం పడుతుందని తెలిపారు. బెల్లంపల్లి లో అరెస్ట్ అయిన వారిలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, ఏబివిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు దీపక్ కుమార్, ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్, బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్, మందమర్రిలో అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్వి నాయకుడు బట్టు రాజుకుమార్, బీజేవైఎం నాయకులు రంగు శ్రీనివాస్, తెలంగాణ జన సమితి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ బి అభిరామ్ లు కలరు.

## అక్రమ అరెస్ట్‌లతో ఉద్యమాన్ని ఆపలేరు..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

విద్యార్థి సంఘాలు టీజీ పి ఎస్ సి ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంగా బోధన్ పట్టణంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులను శుక్రవారం రూరల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసాలె నాగేష్ మాట్లాడుతూ.. టీజీ పి ఎస్ సి ముట్టడి సందర్భంగా పోలీసుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అక్రమ అరెస్టు లతో ఉద్యమాన్ని ఆపలేరని మండిపడ్డారు. గ్రూప్ 2 పోస్టులు1000, గ్రూప్ 3 పోస్టుల సంఖ్యను 2000 వరకు పెంచుతామని ప్రభుత్వం చెప్పి, అధికారంలోకి వచ్చి 6 నెలలు కావస్తున్నా పోస్టుల సంఖ్యను పెంచడంపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు.వెంటనే గ్రూప్ 2,3 అభ్యర్థుల పోస్టుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు

## ఎల్బీనగర్ జోన్ లో పర్యటించిన జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలికాట

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆమ్రపాలి కాట (ఐఏఎస్) శుక్రవారం ఎల్బీ నగర్ జోన్‌లో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ (ఐఏఎస్) తో కలిసి చంపాపేట్ లో గల మల్టీ పర్పస్ మోడల్ మార్కెట్, వనస్థలిపురం లో గల సుష్మ హాకీ స్టేడియంను సందర్శించారు. వారి వెంట హయత్ నగర్ సర్కిల్‌త్రీ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, ఎల్బీనగర్ డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా సంబంధిత సంబంధిత అధికారులు వారి వెంట ఉన్నారు.


జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
06-07-2024


## పాముకాటుకు గురైన పసికందు

### ప్రాణాపాయ స్థితిలో ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స

### సహాయం కొరకు ఎదురుచూపులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:


కన్నతల్లి ఒడిలో సేద తీరాల్సిన పసిప్రాణం పాముకాటుకు గురై, ప్రాణాపాయ స్థితిలో వరం గల్ ఎంజీఎం ఆస్పత్రిలో కొట్టుమిట్టాడు తుంది. హృదయ విదారకరమైన సంఘటన గురువారం పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణంలోని గాంధీ నగర్ చెందిన మల్యాల శ్రీనివాస్ ఇంటికి సున్నాలు వేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ, ఆయన కుమార్తె కీర్తికి గత సంవత్సరం వివాహం చేయగా, ఆమెకు తొలి కాన్పులో పండంటి మగ శిశువుకు జన్మనిచ్చింది. గురువారం రాత్రి ఇంటిలో నిద్రిస్తున్న ఆ బాబును పాము కాటు వేసింది. దీంతో బాబును హుటాహుటిన మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, బాబు పరిస్థితి విషమించడంతో బాబుని మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాబు పరిస్థితి విషమంగా ఉందని కుటుంబీకులు తెలిపారు. నిరుపేద కుటుంబం కావడంతో ఆ కుటుంబం ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తుంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు, మంచి మనసున్న ప్రతి ఒక్కరూ పసికందు చికిత్సకు సహాయం చేసి, ఆదుకోవాల్సిందిగా వేడుకుంటున్నారు. సహాయం చేయాలనుకునే దాతలు ఫోన్ పే, గూగుల్ పే నెంబర్ 7993411825 నెంబర్ కు తమ సహాయాన్ని అందించాల్సిందిగా కోరుతున్నారు.

## బిఆర్ఎస్వి మునుగోడు అధ్యక్షులు

## నలపరాజు రమేష్ అక్రమ అరెస్టు

టైమ్స్ ఆఫ్ వార్త, సంస్థాన్ నారాయణపురం



నిరుద్యోగ సంఘాలు ఇచ్చిన టీజీపిఎస్సి ముట్టడికి వెళుతున్న తరుణంలో రాత్రి 1 గంటలకు పోలీసులు స్వగ్రామం సర్వేల్ ఇంటికి వచ్చి ముందస్తుఅరెస్టు చేసి నారాయణపురం మండల పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది. భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్

## జాబ్ క్యాలెండరు తక్షణమే విడుదల చేయాలని

టైమ్స్ ఆఫ్ వార్త – చౌటుప్పల్



జాబ్ క్యాలెండర్ను అమలు చేయాలని కోరుతూ నిరుద్యోగ జేఏసీ చలో హైదరాబాద్కు పిలుపునిచ్చిందో పిలుపు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేసినటువంటి బిఆర్ఎస్వి నాయకులను కార్యకర్తలను ఉద్యమ సంఘాల నాయకులను కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను. ప్రజాస్వామ్యం హక్కుల గురించి మాట్లాడి ఏ విధంగా కంచలు ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ నిర్బంధించి అరెస్టులు చేస్తారని ప్రశ్నిస్తున్నాం ఈ దేశంలో ఈ రాష్ట్రంలో నిరుద్యోగం పెరగడానికి ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీ అని 610 జీవో అమలు చేస్తే ఈరోజు తెలంగాణలో ఇంత మంది నిరుద్యోగులు ఏ విధంగా ఉండే వాళ్ళని ప్రశ్నిస్తున్నాంఈ దేశాన్ని ఈ రాష్ట్రాన్ని అధిక సంవత్సరాలు పరిపాలించి స్కీములతో స్కాంల్లతో మోసపూరితమైనటువంటి వాగ్దానాలతో కాలం వెల్లదీసిందని ప్రజలందరూ గమనిస్తున్నారని తెలుపుతున్నాం జాబ్ క్యాలెండర్ను తక్షణమే ప్రకటించాలని రెండు లక్షల ఉద్యోగాలపై మెగా డీఎస్సీ తోపాటు నిరుద్యోగ భృతి పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నారు

## త్వరలో జాబ్ క్యాలెండర్

(మొదటి పేజీ తరువాయి)..



నోటిఫికేషన్ ప్రకారం ప్రిలిమ్స్లో మెరిట్ ఆధారంగా ఒక్కో పోస్టుకు 50మంది చొప్పున మెయిన్స్కు ఎంపిక జరుగుతుందని వివరించారు. ఇప్పుడు ఒక పోస్టుకు 100మందిని ఎంపిక చేసేలా నిబంధనలను సవరిస్తే కోర్టులు జోక్యం చేసుకునే ప్రమాదం ఉందని, నోటిఫికేషన్లో ఉన్న నిబంధనలను మార్చితే న్యాయపరంగా చెల్లుబాటుకాదని, నిబంధనలను మార్చితే మళ్లీ ఈ నోటిఫికేషన్ కూడా నిలిచిపోతుం దని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా గ్రూప్–1 పరీక్ష రెండోసారి రద్దయినప్పుడు హైకోర్టు చేసిన వ్యాఖ్యలను అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అప్పటి నోటిఫికేషన్లో ఉన్న బయోమెట్రిక్ పద్ధతిని ఎందుకు పాటించలేదన్న ఏకైక కారణంతో రాష్ట్ర హైకోర్టు పరీక్షను రద్దు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. కాగా 1999లో యూపీఎస్సీ వర్సెస్ గౌరవ్ ద్వివేది కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు గురించి కూడా చర్చించారు. ఆ తీర్పు ప్రకారం నోటి ఫికేషన్లో పేర్కొన్నదానికంటే ఎక్కువమందికి అవకాశం ఇస్తే ముందుగా ఉన్నవాళ్లకు అన్యాయం జరిగినట్టేనని సుప్రీంకోర్టు స్పష్టంచేసిందని తెలిపారు.

### గ్రూప్-2, 3 పోస్టుల పెంపుపైనా చర్చ

సమావేశంలో గ్రూప్–2, 3 పోస్టుల పెంపుపైనా చర్చించారు. పరీక్షల ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో పోస్టులు పెంచడం కూడా నోటిఫికేషన్ను ఉల్లంఘించినట్టే అవుతుందని తెలిపారు. దాంతో కోర్టులు కూడా జోక్యం చేసుకునే పరిస్థితి ఉంటుందన్న విషయాన్ని కూడా అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గ్రూప్–1కు కొత్తగా నోటిఫికేషన్ ప్రకటించడంతో పోస్టుల సంఖ్య పెంచడం సాధ్యమైందని, గ్రూప్ –2, 3 నోటిఫికేషన్లకు అలాంటి వెసులుబాటు లేదని స్పష్టంచేశారు. కాగా సమావేశంలో పాల్గొన్న విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రూప్–2, డీఎస్సీ పరీక్షలు ఒకదానివెంట ఒకటి ఉండడంతో అభ్యర్థులు నష్టపోతున్నారని సీఎంతో అన్నారు. జూలై 17 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు ఉన్నాయని, ఆ వెంటనే ఆగ స్టు 7, 8 తేదీల్లో గ్రూప్–2 ఉన్నదని, దాంతో అభ్యర్థుల ప్రిపరేషన్కు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. స్పందించిన సీఎం రేవంత్, పరీక్షల తేదీల విషయంలో టీజీపీఎస్సీ, విద్యాశాఖతో చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

# పేదల గుడిసెలపై విషం చిమ్మిన నమస్తే తెలంగాణ!

- భూస్వాములు బిఆర్ఎస్ నాయకులతో కుమ్మక్కై గుమాస్తా తెలంగాణగా మారిన పత్రిక
- గుడిసెలు వేసుకున్న పేదలకు అండగా నిలిచిన కమ్యూనిస్టులపై అసత్యపు ఆరోపణలు
- కెసిఆర్ హయాంలో అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తే పేదలు నేడు భూ పోరాటం ఎందుకు చేసేవారు
- 1000 కి చదరపు గజం అంటూ అసత్యపు వార్తా కథనం
- నమస్తే తెలంగాణ దినపత్రిక అసత్యపు విషపు రాతలపై కన్నెర్ర చేసిన కామ్రేడ్స్
- హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో నమస్తే తెలంగాణ దినపత్రికపై ఫిర్యాదు




టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:

భూస్వాములు,బిఆర్ఎస్ నాయకులతో నమస్తే తెలంగాణ దినపత్రిక యాజమాన్యం కుమ్మక్కై కోట్లాది రూపాయలకు అమ్ముడుపోయి భూధాన్ భూమిలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలపై విషం చిమ్మేల 1000కి చదరపు గజం శీర్షికన తప్పుడు విషపు వార్త కథనాలను ప్రచురించి భూదాన భూమిలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు అండగా నిలిచిన కమ్యూనిస్టులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడేలా వార్త కథనాలను ప్రచురించిన నమస్తే తెలంగాణ దినపత్రిక పై తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు డిమాండ్ చేశారు. పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన నమస్తే తెలంగాణ దినపత్రిక భూస్వాములకు రాజకీయ నాయకులకు కొమ్ముకాస్తున్నాయన్నారు. వారం రోజుల క్రితం కొందరు తమకు అనుకూలమైన వారికి ప్లాట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారని,తాము కాదన్నందుకు కక్షపూరితంగా వ్యవహరించి బ్లాక్ మెయిల్ కు పాల్పడుతూ వార్తా కథనాలు ప్రచురించారని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పేపర్లో ప్రచురించిన ఆరోపణలను రుజువు చేయని యెడల తాము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు.నమస్తే తెలంగాణ దినపత్రిక భూస్వాముల గుమస్తా దినపత్రికగా మారిందని సిపిఐ నాయకులు ఎద్దేవ చేశారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కుంట్లూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 215 నుండి 224 వరకు గల భూమిలో గత ఐదు సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ నాయకులు కెసిఆర్ కాలనీ పేరుతో ఇదే భూమిలో 100 గజాల స్థలం ఇప్పిస్తామంటూ ఫేక్ ప్రొసిడింగ్ పత్రాలు తయారుచేసి లక్షల రూపాయల వసూళ్లకు పాల్పడడం జరిగిందని,ఈ భూదాన్ భూముల్లో అక్రమ కట్టడాలను సిపిఐ పార్టీ అడ్డుకొని కూల్చివేసిందన్నారు.ఇప్పుడు నమస్తే తెలంగాణ దినపత్రిక యాజమాన్యం వారితో కుమ్మక్కై బేరాసారాలు కుదుర్చుకొని గుడిసెలు వేసుకున్న నిరుపేదలపై వారికి అండదండగా ఉన్న సిపిఐ నాయకుల పై తప్పుడు వార్త కథనాలు ప్రచురిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని వారు మండిపడ్డారు. భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి లను కలసి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.గత కెసిఆర్ ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తామని ప్రకటించడంతో ఇల్లు లేని నిరుపేదలందరూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు చేసుకోగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించవలసిన డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లను బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ధారా దత్తం చేసి నిరుపేదలకు మొండిచేయి చూపారని, కెసిఆర్ ప్రభుత్వం నిరుపేదలకు నాడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తే నేడు భూదాన్ భూమిలో నిరుపేదలు గుడిసెలు వేసుకునే పరిస్థితులు ఎందుకు వస్తాయని ఈ విషయాలు నమస్తే తెలంగాణ దినపత్రిక కంటికి నాడు కనిపించలేదా అంటూ సిపిఐ నాయకులు చురకలు అంటించారు. అర్హులైన నిరుపేదలందరికీ న్యాయం జరగాలని లక్ష్యంతో తాము జనసేవ దళ్ టీం ను ఏర్పాటు చేసి గుడిసేవాసులకు రక్షణ కల్పించామని అన్నారు. తాము అధికార యంత్రాంగంపై తిరగబడేందుకు సిద్ధంగా ఉన్నామంటూ ఒక అధికారి నమస్తే తెలంగాణ దినపత్రికకు తెలిపారని తప్పుడు వార్తలు ప్రచురించారని దమ్ముంటే ఆ అధికారి పేరు వెల్లడించాలని సవాల్ విసిరారు.రెవెన్యూ పోలీస్ అధికారులను రెచ్చగొట్టేలా వారి పత్రికలో తప్పుడు వార్త కథనాలు ప్రచురించారని మండిపడ్డారు. గత సంవత్సరం నర కాలంగా నిరుపేదలైన గుడిసె వాసులు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ చలికి వణుకుతూ కనీస సౌకర్యాలు లేకపోయినా సొంతింటి కల సాకారం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని అలాంటి వారికి సిపిఐ పార్టీ అండదండగా ఉంటుందన్నారు. గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు రక్షణ కవచంగా ఉన్న వాలంటీర్లపై సైతం నమస్తే తెలంగాణ దినపత్రిక తన విషపు రాతలతో విషం చిమ్ముతోందని, గుడిసెల్లో రాత్రిపూట అసాంఘిక కార్యక్రమాలు గుడుంబా,గంజాయి వ్యాపారాలు సాగుతున్నాయంటూ నిరుపేదలు వేసుకున్న గుడిసెలను ఖాళీ చేయించి భూస్వాములకు అప్పగించి భూస్వాములకు బిఆర్ఎస్ పార్టీ నాయకుల సేవలో తరించాలని చూస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము డబ్బులు వసూలు చేసి ఇళ్ల స్థలాలు ఇస్తున్నట్లుగా తప్పుడు వార్త కథనాలు ప్రచురించి నిరుపేదలకు అండగా ఉన్న కమ్యూనిస్టులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఇప్పటివరకు తమపై ఎన్నో కేసులు నమోదైన వెన్ను చూపలేదని, మీ పత్రికలోఎన్ని వార్త కథనాలు ప్రచురించిన ఎన్ని అసత్యపు ఆరోపణలు చేసిన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు దక్కేవరకు తమ భూ పోరాటం ఆపే ప్రసక్తే లేదని, కెసిఆర్ ప్రభుత్వం హయాంలో ఎంతమంది నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించారో చెప్పాలన్నారు. సిపిఐ పార్టీ ఎన్నో భూ పోరాటాలు నిర్వహించి వేలాది మంది ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించిన ఘనత సిపిఐ పార్టీకే దక్కుతుందన్నారు. రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ఎంతమంది నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించిందో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు.కుంట్లూరు భూదాన భూమిలో గుడిసెలు వేసుకున్న నిరుపేదల జోలికి వస్తే వారి ఆగ్రహావేశాలకు గురికాక తప్పదని సిపిఐ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, సిపిఐ నాయకులు పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాల వ్యాపారం..

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్






బోధన్ మండలంలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాల వ్యాపారం యధేచ్ఛగా సాగుతోంది. తమని అడిగేవారు లేరన్న విదంగా పాఠశాలల యాజమాన్యాలు వ్యవరరిస్తున్నాయి. తమపిల్లలు మంచిగా చదువు కోవాలని తల్లిదండ్రులు ఆర్థిక కష్టాలకు ఓర్చి ప్రయివేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ఇదే అదునుగా తీసుకుంటున్న యాజమాన్యాలు. విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అందిన కాడికి దండుకుంటున్నారు. చదువుకోవాలంటే విద్యార్థులు తమ వద్దే పుస్తకాలు కొనాలని కండిషన్లు పెడుతున్నారు. పుస్తకాల పేరిట కాకుండా విద్యార్థుల తల్లిదండ్రులపై పాఠశాలల యాజ మాన్యాలు వేలకు వేలు ఫీజుల భారం మోపుతున్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు చేసేది లేక అప్పులు తెచ్చి తమ పిల్లల్ని చదివిస్తున్నారు. పుస్తకాల ధరలపై విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నించినా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. కొన్ని పాఠశాలలు యాజమాన్యాలు మా రేటింతే ఇకపై మీ ఇష్టం అని మొహం పైనే చెబుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంతోనే ప్రైవేట్ యాజమాన్యాలు అడ్మిషన్ ఫీజు ,పుస్తకాల ఫీజు తో పాటు ఫీజుల భారం మోపుతున్నారనే ఆరోపణలు వస్తున్న ఇవేమీ పట్టించుకోకుండా అడ్మిషన్ ఫీజులు పుస్తకాల దందాను ప్రైవేటు పాఠశాలల పాలిట కల్ప తరవుగా మార్చుకుంటున్నారు. పాఠశాలల్లో వసతులు లేకపోయినా పుస్తకాల దందా నిర్వహించిన అధిక ఫీజులు వసూలు చేసిన సంబంధిత విద్యాశాఖ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు ఇది తమ అంశం కానట్టు వివరించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా అరకొర వసతులతో పాఠశాలలు నిర్వహిస్తున్నా ఫీజుల వసూళ్లలో మాత్రం పోటీపడి మరి వసూలు చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు పుస్తకాల దోపిడి అదనంగా ఉంటోంది.

నిబందనల ప్రకారం ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో కూడా ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లోని పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలి. ఎస్సి ఈ ఆర్టి రూపొందించిన పుస్తకాలను తెప్పించు కోవాలి. కానీ ప్రైవేట్ పాఠశాలల వారు వారికి న చ్చి న పుస్తకాలను విద్యార్థులకు అంటగడుత న్నారు. భవిష్యత్తులో కాంపిటేటివ్ పరీక్షలలో ఎస్సిఈ ఆర్టి సిలబస్నే ప్రామాణికంగా తీసుకుం టారు. ఇక నోటు పుస్తకాలు విద్యార్థుల అవసరాన్ని బట్టీ తల్లిదండ్రులు సమకూర్చుకోవాల్సింటుంది. అయితే ఇక్కడ పాఠ్యపుస్తకాలకు, నోటు పుస్తకాలకు గంపగుత్తగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల విద్యార్థుల తల్లిదండ్రులను నగదు వసూలు చేస్తున్నాయి. పుస్తకాల కొనుగోలు ధరల కంటే రెట్టింపు ధరలను వసూలు చేయడం గమనార్హం.ప్రభుత్వ ధరల ప్రకారం ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాల ధరలు రూ.350 నుంచి 760 వరకు ఉన్నాయి. వీటికి తోడు అదనంగా నోటు పుస్తకాలు కొనుగోలు చేయాల్సి ఉంది. పెద్ద తరగతులకు నోటు పుస్తకాల ఖర్చు కాస్త ఎక్కువగా ఉంటుందనుకున్నా.. గరిష్ఠంగా రూ.1600 మించి ఉండదు. అన్ని కలిపి పదో తరగతికి కూడా రూ.3 వేలతో పుస్తకాల ఖర్చు సరిపోవాల్సి ఉంది. అయితే ప్రైవేటు పాఠశాలలు ఇష్టానుసారంగా పుస్తకాల ధరల మోత మోగిస్తున్నాయి. చిన్న తరగతులకే రూ.3,250 రూపాయలు వసూలు చేస్తుండగా, పెద్ద తరగతులకు రూ.8 వేలు వరకు వసూలు చేస్తున్నాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు.ఇకనైనా విద్యాశాఖ,జిల్లా ఉన్నత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## కజిరంగా పార్క్లో 77 వన్య ప్రాణులు మృతి

**గువాహటి :** సుప్రసిద్ధ కజిరంగా జాతీయ పార్కు లోపల ఇటీవలి సంవత్సరాల్లో అత్యంత అధ్వాన వరదల్లో 77 వన్య ప్రాణులు మరణించినట్లు, మరి 94 వన్య ప్రాణులను వరద నీటిలో నుంచి రక్షించినట్లు పార్కు అధికారి ఒకరు శుక్రవారం వెల్లడించారు. 77 వన్య ప్రాణులు నీటిలో మునక వల్ల లేదా చికిత్స సమయంలోను చనిపోయినట్లు ఆయన తెలిపారు. మరణించిన జంతువుల సంఖ్య గురువారం నాటి 31 నుంచి పెరిగింది. పార్కులో వరద నీటిలో మునిగి మూడు ఖడ్గమృగాలు, 62 జింకలు, ఒక ఓట్టర్, చికిత్స సమయంలో 11 జంతువులు మరణించాయి. అటవీ అధికారులు 85 జింకలు, రెండు లేళ్లు, రెండు గుడ్లగూబలు, ఒక్కొక్క పిల్ల ఖడ్గమృగం, పిల్ల కుందేలు, పిల్ల ఓట్టర్, గున్న ఏనుగు, అడవి పిల్లి పిల్లను రక్షించారు. ప్రస్తుతతం 33 జంతువులు వైద్య చికిత్సలో ఉన్నాయి. మరి 50 జంతువులను చికిత్స అనంతరం పార్కులోకి వదలిపెట్టినట్లు అధికారి తెలియజేశారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
06-07-2024



## ఫార్మా రాజధానిగా హైదరాబాద్..

(మొదటి పేజీ తరువాయి)..



యువ తరాన్ని తీర్చిదిద్దుతామన్నారు.
ఫార్మా యూనివర్శిటీ ఏర్పాటుకు కార్యాచరణ ప్రణాళిక కొనసాగుతుందని, త్వరలోనే కార్యరూపం దాల్చుతుందని పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఐటీ రంగానికి పునాది వేసింది కాంగ్రెస్సేనని పేర్కొన్నారు. ఓఆర్ఆర్‌కు సమాంతరంగా 30వేల కోట్లతో ఆర్ఆర్ఆర్ ప్రారంభించబోతున్నామన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి ఇది మరింత దోహదపడుతుందని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధికి తోడ్పాటు అందించాల్సిందిగా ఫార్మా పరిశ్రమను కోరుతున్నామన్నారు. ఐపీసీఏ అధ్యక్షుడు పార్థసారథిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య సవాళ్లకు వినూత్న పరిష్కారాలను ఎక్స్‌పో అందిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో శాస్త్రీయ ఆవిష్కరణలకు ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఫార్మా పరిశ్రమల యాజమాన్యాలు కార్యక్రమాలను చేపడుతున్నాయన్నారు. వచ్చే ఐదేళ్లలో ఈ రంగంలో 12% వృద్ధి నమోదవుతుందని తెలిపారు. ఐపీసీఏ జనరల్ సెక్రటరీ టీవీ నారాయణ మాట్లాడుతూ కొవిడ్ సమయంలో 12లక్షల మందిపైగా ఫార్మసిస్టులు రాత్రి, పగలు పని చేశారని గుర్తు చేశారు. ఫార్మసీ రంగంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫార్మా వర్శిటీ ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. అనంతరం ఫార్మా రంగానికి తోడ్పాటు అందించిన వారికి అవార్డులు అందజేశారు. ఫార్మా రంగంలో ఉద్యోగావకాశాలు కల్పిస్తూ ఏర్పాటు చేసిన ప్లేస్‌మెంట్ కార్యక్రమానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది.

## నేడు ప్రజాభవన్‌లో ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ

(మొదటి పేజీ తరువాయి)..



పాటు విద్యుత్ సంస్థలకు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్య బకాయిలపై చర్చించే అవకాశమున్నట్టుగా తెలిసింది. దాదాపు రూ.24 వేల కోట్లు ఎపి ప్రభుత్వం తెలంగాణకు చెల్లించాల్సి ఉంది. కానీ, రూ.7 వేల కోట్లు తెలంగాణ తమకు చెల్లించాల్సి ఉందని ఎపి పేర్కొంటుంది. కొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తర్వాత విభజనకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవలే మైనింగ్ కార్పొరేషన్‌కు సంబంధించిన నిధుల పంపిణీకి పడిన చిక్కుముడి కూడా వీడిపోయింది. షెడ్యూల్ 9లో ఉన్న మొత్తం 91 సంస్థలు ఆస్తులు, అప్పులు, నగదు నిల్వల పంపిణీపై కేంద్ర హెూం శాఖ షీలాబీడే కమిటీని వేసింది. వీటిలో 68 సంస్థలకు సంబంధించిన పంపిణీకి అభ్యంతరాలేమీ లేవని ఇరు రాష్ట్రాలు పేర్కొనగా మిగతా 23 సంస్థల పంపిణీపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. పదో షెడ్యూల్‌లో ఉన్న 142 సంస్థల్లో తెలుగు అకాడమీ, తెలుగు యూనివర్సిటీ, అంబేద్కర్ యూనివర్సిటీ వంటి 30 సంస్థల పంపిణీపై ఇంకా వివాదాలు కొనసాగుతున్నాయి. ఎపి పౌరసరఫరాల సంస్థ విభజనకు ముందు తెలంగాణ రూ. 354 కోట్లకు పైగా రుణాలను తెలంగాణ ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. కేంద్రం నుంచి తమకు రావాల్సిన సబ్సిడీ బకాయిలను ఎపికి బదిలీ చేయాలని తెలంగాణ వాదిస్తోంది. సింగరేణి సంస్థ పూర్తిగా తెలంగాణదేనని, అనుబంధం కంపెనీ అప్మెల్‌ను తమకే కేటాయించాలని తెలంగాణ కోరుతుంది. ఎపి మాత్రం సింగరేణి సహా అప్మెల్‌ను విభజన చేయాలని సూచిస్తోంది.

గతంలో 30 సమావేశాలు జరిగినా

రాష్ట్ర విభజనతో రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం గతంలో పలుసార్లు అధికారికంగా చర్చలు జరిపినప్పటికి పురోగతి లేకపోవడంతో ఈ దఫా చంద్రబాబు, రేవంత్‌రెడ్డిల భేటీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఉమ్మడి రాజధాని హైదరాబాద్ గడువు ముగిసిపోయిన నేపథ్యంలో విభజన సమస్యలపై జరుగనున్న చర్చలు మరింత ఆసక్తి రేపుతున్నాయి. గతంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సారథ్యంలో జరిగిన సదరన్ జోన్ కౌన్సిల్ సమావేశాల పాటు రెండు రెండు రాష్ట్రాల మధ్య 30 సమావేశాలు జరిగిన విభజన వివాదాలు పదేళ్ల నుంచి పరిష్కారం కాలేదు. తరుచూ ఆస్తుల పంపకం, అప్పుల చెల్లింపు, జల వివాదాలపై రెండు రాష్ట్రాల మధ్య తగాదాలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో నేడు జరిగే భేటీలో చర్చించాల్సిన ఎజెండా అంశాలపై రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ముందస్తు కసరత్తుతో సిద్ధమయ్యాయి. తెలంగాణ నుంచి ఎపికి రావాల్సిన బకాయిలు, ఆస్తులు ఏమున్నాయన్న కోణంలో ఎపి ప్రభుత్వం సమాచారం సేకరణతో సిద్ధమైంది. ముందుగా పరిష్కారానికి వీలున్న సమస్యలపై నేటి భేటీలో రెండు రాష్ట్రాల సిఎంలు నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తోంది.

దిల్ భూముల కోసం పేచీ

ముఖ్యంగా దక్కన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ల్యాండ్ హెూల్డింగ్స్ లిమిటెడ్ (దిల్) సంస్థకు హైదరాబాద్ సహా జిల్లాలో ఉన్న 238ఎకరాల భూములను కమిషన్ నుంచి తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేయగా, 2015లో ఎపి హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది. దిల్ ఆస్తుల విభజన చేయాలని నిపుణల కమిటీ సిఫారసులను తెలంగాణ వ్యతిరేకిస్తుంది. విభజన చట్టంలో పొందుపరుచని 12సంస్థల విభజనకు ఎపి పట్టుబడుతుండగా తెలంగాణ వ్యతిరేకిస్తుంది. ఆర్టీసి ఆస్తుల విభజన జరగకపోవడం కీలకమైన మరో సమస్యగా ఉంది. అలాగే ట్రాన్స్‌కో, ఉన్నత విద్యా మండలి, పట్టణాభివృద్ధి శాఖ పరిధిలోని ఎపి హౌసింగ్ బోర్డు నుంచి కొన్ని వేల కోట్ల రూపాయల మేర పెండింగ్ బకాయిలు తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎపికి రావాల్సి ఉంది. ఎపి ఫైనాన్స్ కమిషన్ విభజన కూడా మరో చిక్కుముడిగా తయారైంది.

ఉద్యోగుల విభజన కొలిక్కి వచ్చేనా

రెండు రాష్ట్రాల మధ్య సమస్యలలో ఉద్యోగుల విభజన అంశం మరో కీలకాంశంగా ఉంది. ఇప్పటికే కొంత మంది ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు అక్కడి వారు ఇక్కడ ఇక్కడి వారు అక్కడ పని చేస్తున్నారు. ఎపికి అలాట్ చేసిన వారు కూడా తెలంగాణలో పని చేస్తున్న పరిస్థితి. అలాంటి వారి విషయంలో ఏం చేయాలన్న దానిపై క్లారిటీకి రావాలని ఎపి ప్రభుత్వం భావిస్తోంది.

# దశాబ్ద కాలంగా భువనగిరి

# మున్సిపాలిటీ రెవెన్యూ అధికారుల అలసత్వం


- ప్రతి అర్ధ సంవత్సరం కోట్ల రూపాయల ఆస్తి పన్ను నష్టం
- నేటికీ బహుళ అంతస్తుల యజమానుల నుండి 2014 నాటి ఆస్తిపన్నె వసూలు ?
- ఆస్తిపన్ను రీ అసెస్మెంట్ కు నోటీసులు జారీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్
- కమీషనర్ పై రాజకీయ ఒత్తిడి తెచ్చి ఆస్తిపన్ను వసూలను నిలిపి వేతకు విఫల ప్రయత్నాలు
- మున్సిపల్ అభివృద్ధి ధ్యేయంగా కమీషనర్ అడుగులు





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

మున్సిపాలిలా అభివృద్ధికి ఆదాయ వనరులలో ఆస్తిపన్నె ప్రధానంగా పరిగణించబడుతుంది. హైదరాబాద్ కు కూత పెట్టు దూరంలో ఉన్న భువనగిరి మున్సిపాలిటీ 1953లో ఏర్పడిన విషయం తెలిసిందే. కానీ ఈ చారిత్రాత్మక భువనగిరి మున్సిపల్ దశాబ్దాలు గడిచిపోతున్న పతక స్థాయిలో అభివృద్ధి చెందకపోవటం మున్సిపల్ రెవెన్యూ అధికారులు కారణమని పట్టణ ప్రజల ఆరోపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డ నాటి పూర్వం ఉన్న ఆస్తిపనునే మున్సిపల్ రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులతో పాటు పాలకవర్గాలు వారి ఆస్తులను పెంచు కోవడానికి ప్రయత్నించినారే తప్ప భాగ్యనగరానికి పోటీపడి అభివృద్ధి పరచడంలో పూర్తిగా విఫలమైనట్లు విశ్లేషకులు ఆరోపిస్తున్నారు. చారిత్రాత్మక విషయం ఏంటంటే 2014లో భువనగిరి పట్టణంలోని గృహఆవాసాలు, భహుళ్ళ అంతస్తుల భవన యజమాల నుండి, వ్యాపార సముదాయాల పక్కా భవనాల నుండి, ఆస్పత్రులు, నర్సింగ్ హెూమ్ లో, పాథాలాజి కల్ లేబరేటీలు, పట్టణ శివార్లలో కలిగి ఉన్న పరిశ్రమల నుండి ఆస్తి పన్ను వసూలు చేస్తున్నారే తప్ప మున్సిపల్ చట్టం పరిధిలో మున్సిపల్ అధికారులు, పాలకవర్గాలు కలిగి ఉన్న హక్కులను వినియోగించి ఎప్పటికప్పుడు ఆస్తిపన్ను రివిజన్, అసెస్మెంట్ చేసి ఆస్తి పన్ను వసూలు చేసేందుకు ప్రయత్నాలు చేయకపోవడంతో ప్రతి అర్థ సంవత్సరం కోట్లాది రూపాయల ఆస్తిపన్ను నష్టపోయింది అన్న విషయం ఇటీవల బదిరిపోయి వచ్చిన మున్సిపల్ కమిషనర్ చర్యలను చేపట్టేంతవరకు గుర్తుకు రాకపోవటం మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోను న్నది. గత రెండున్నర దశాబ్దాల క్రితం భువనగిరి మున్సిపాలిటీ పరిధిని నాటి ప్రభుత్వం పెంచిన విషయం తెలిసిందే, అంతేగాక గత మున్సిపల్ ఎన్నికలు నిర్వహించే ముందు కొన్ని గ్రామా పంచాయితీల పరిధిలో భువనగిరి మున్సిపాలిలో విలీనం చేసి ఎన్నికలకు పోయిన విషయం తెలిసిందే. అయితే పట్టణ శివారులో 186 ఎకరాల్లో విస్తరించి ఉన్న గ్లాస్ ఫ్యాక్టరీతోపాటు 42 నల్గొండ రోడ్‌లో ఉన్న కొన్ని పరిశ్రమలు, పగిడిపల్లి శివ లో ఉన్న ఐరన్ స్పాంజ్ కంపెనీ, హైదరాబాద్ జాతీయ రహదారి ఇరువైపులా ఉన్న ఇండస్ట్రియల్ జోన్లో వెలిసిన పరిశ్రమలు, బౌల్ అంతస్తులు బంగ్లాలో, అదేవిధంగా పగిడిపల్లి గ్రామ సమీపంలో వెలిసిన అనేక కాలనీలతో పాటు అనేక వెంచర్లలో నిర్మించబడ్డ బహుళ అంతస్తుల బంగ్లాల యజమాను నుండి మున్సిపల్ రెవిన్యూ అధికారులతో పాటు టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా సహకరిస్తే ప్రతి సంవత్సరం భువనగిరి మున్సిపాలిటీ సుమారు 20 కోట్ల ఆస్తి పన్ను వసూల్ అయ్యాస్కారమందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఇది ఇలా ఉండగా మున్సిపాలిటీలు ఘనంగా అభివృద్ధి పడాలంటే ఆయా ప్రభుత్వాలు మంజూరు చేసే ఫైనాన్స్ నిధులతో పాటు పట్టణాల అభివృద్ధి నిధులు మంజూరు అయితే ఆయా మున్సిపాలిటీలో ప్రజలు మెచ్చుకునే తరహాలో అభివృద్ధి చోటు చేసుకుంటుంది. అయితే మున్సిపాలిటీల పరిమితులలో నిర్మించబడ్డ నివాస, వాణిజ్య, పరిశ్రమల నుండి, ఆస్తిపన్ను వసూలు చేయడం జరుగుతున్నది. తెలంగాణ రాష్ట్రం2014 లో ఏర్పడ్డ. నూతనంగా నిర్మించబడ్డ అన్ని రకాల భవనాలు, పాత భవనాలతో పాటు, ఆస్తి పన్ను నిర్ణయించడం, వసూలుకు



సంబంధించిన మార్పులు ఏమైనా ఉంటే పన్ను ముగింపులో అవసరమైన మార్పులు చేయడం కోసం టౌన్ ప్లానింగ్ అధికారుల సహాయంతో పాటు, ఆస్తి పన్ను వసూలు చేసేందుకు నియమించబడ్డ అధికారులతో సమాచారం తో, అవసరమైన ఆస్తిపన్ను బస్సులలో మార్పులు, చేర్పులు చేయడం జరుగుతుంది. భవనాలు అంతస్తుల భవనాలతో పాటు ఇతరేతర భవనాల దుకాణాల వ్యాపార సముదాయాల భౌతిక కొలతలు, ఇతర పరిమితుల ఆధారంగా ఇంటి పన్ను అనగా ఆస్తి పన్నును మున్సిపల్ అధికారులు విధించే ఆయా ఆవాసాల యజమానులకు సమాచారం ఇవ్వడం జరుగుతుంది. విధించిన ఆస్తి పన్నును మున్సిపాలిటీ రెవిన్యూ వసూల్ విభాగంలో మున్సిపల్ చట్టంలో సూచించిన విధంగా అట్టి భవనాల వార్షిక ఆదాయం విలువ, పన్నుల రేటు ఆధారంగా ఆస్తి పన్ను విధించబడుతుంది. ఈ సందర్భంగా ప్రాపర్టీ యొక్క వార్షిక అద్దె విలువ, కలిగి ఉన్న ఆస్తి ఏ జోన్ లో ఉన్నది,, జోనల్ స్థానం, నివాస స్థితి, భవనాలు టైప్, నిర్దిష్ట పరిస్థితులను వర్తింపజేసే విధంగా, వాటి కొలతల ఆధారంగా ఆ భవనం యొక్క ఆస్తి పన్ను విధించడం జరుగుతుంది. మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు రెవెన్యూ విభాగం సిబ్బంది సేకరించిన వివరాలకు అనుగుణంగా నిర్దిష్ట పరిస్థితులు వర్తింపజేసే విధంగా ఆస్తిపన్ను వసూలు తుది రూపం ఇచ్చి సంబంధిత అధికారుల అనుమతులు పొంది ఆస్తిపం వసూలు చేయాల్సి ఉంటుంది. భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో 20 విద్యాసం స్థలు, పది కన్నా ఎక్కువ జూనియర్, డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్నాయి. వీరందరూ గత కొన్ని సంవత్సరాలుగా పాత భవనాలను కొలిచివేసి బహుళ అంతస్తుల భవనాలను కొన్ని వెయ్యి, మరి కొన్ని 2000 చదరపు గజాలు, మరి కొందరు మల్టీ అంతస్తుల భవనాలను నిర్మించి ఉన్న సంగతి పాఠకులకు తెలిసిందే. ప్రస్తుత పరిస్థితులలో మున్సిపల్ కమిషనర్ రామానుజన్ రెడ్డి తీసుకున్న పరిస్థితులకు అనుగుణంగా మున్సిపల్ సిబ్బంది లెక్కలు చేపట్టి ఆస్తి పన్ను విధిస్తే సుమారు 20 కోట్ల రూపాయల ఆస్తిపన్ను ప్రతి ఆరు నెలలకు వసూలు చేయడం జరుగుతుందని పలువురు భావిస్తు న్నారు. 2002లో అప్పటి మున్సిపల్ కమిషనర్ మాదిరి లక్ష్మారెడ్డి ఆస్తిపన్ను వసూలుకు గజిట్ నోటిఫికేషన్ చేసిన విషయం తెలిసిందే, ఈ మేరకు భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో కలిగి ఉన్న నివాస వసతి భవనాలు, షాపులు కార్యాలయాలు బ్యాంకులో హాస్పిటల్ నర్సింగ్ హెూమ్స్, వైద్య పరీక్షలు నిర్వహించే లేబరేటరీలు, విద్యాసంస్థలు హెూటల్స్ లాడ్జింగ్స్ రెస్టారెంట్లు, గోదాములు ఇతర వ్యాపార సంస్థలు పారిశ్రామలు , సినిమా థియేటర్లో కమ్యూనిటీ హాల్స్, కళ్యాణ మండపాలు, ఆడిటోరియంలో



స్టేడియంలో భవనాలు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనాలు ఇతరేతర వినియోగాలకు వచ్చే భవనాలకు ఆస్తి పన్ను వసూలు చేయాల్సి ఉంటుంది.ఆస్తిపన్ను అంచనా వేయడానికి వార్షిక ఆస్తి పన్ను మాదిరిగానే లెక్కించబడుతుంది దానికి సిలబ సూత్రాన్ని మున్సిపల్ పన్ను వసూలు చేసే అధికారులు అనుసరించాల్సి ఉంటుంది. ఉదాహరణగా వార్షిక ఆస్తిపన్ను = చదరపు అడుగులలో 3.5 **X** లెంత్ ఏరియా **X** నెలవారి అద్దె విలువ చదరపు అడుగులలో లెక్కలు వేయాల్సి ఉంటుంది. అదేవిధంగా ఆస్తి యజమాని ఆధార్ కార్డు, బిల్డింగ్ పర్మిషన్, ప్రస్తుత ఆస్తి మార్కెట్ విలువ సర్టిఫికెట్ను మున్సిపల్ అధికారులకు అందజేయాల్సి ఉ ంటుంది. అయితే మున్సిపల్ అధికారులు గతంలో జారీ చేసిన గజ్జి నోటిఫికేషన్ లో చదరపు అడుగు బదులు చంద్రపు మీటర్గా పేర్కొనడంతో ఆస్తిపనివసుల్లో కూడా అధిక నష్టం కలిగే ఆస్కారం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పద్ధతిలో నోటీసులు గృహ యజమానులకు అందజేసే సిబ్బంది ఆ భవనాల ఫోటోలను సంబంధిత అధికారులకు అందజేయాల్సి ఉంటుంది. ఇటువంటి పద్ధతులను సమర్థవంతంగా అనుసరించినట్లయితే భువనగిరి పట్టణ పరిధిలో సుమారు 20 నుండి 25 కోట్ల ఆస్తి పన్ను వసూల్ అయ్యే ఆస్కారం ఉందని మున్సిపల్ కమి షనర్ రామానుజన్ రెడ్డి తెలిపినారు. ఆస్తి పన్ను రివిజన్ చేసేందుకు ప్రతి ఇంటికి నోటీసులు అందజేస్తున్నామని అన్నా రు. తమ మున్సిపాలిటీ గత దశాబ్ద కాలంగా నష్టపోతున్న ఆస్తిపన్నును వసూలు చేయబోతున్నామని ఆయన హామీ ఇచ్చారు

# ఇది ప్రజాకంటక పాలన

### హామీల గురించి అడిగితే నిర్బంధమా?

### శాంతియుతంగా నిరసన తెలిపితే అరెస్టా?

### ఉద్యోగార్థుల డిమాండ్లను పరిష్కరించాలి

### నిరుద్యోగుల అక్రమ అరెస్టులపై ఖండన



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'ఇది ప్రజాపాలన కాదు.. ముమ్మాటికీ ప్రజాకంటక పాలన. ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరితే ఇంత నిర్బంధమా? ప్రభుత్వాన్ని ప్రశ్నించిన పాపానికి నిరుద్యోగులను అక్రమంగా అరెస్ట్ చేస్తరా? తెల్లదొరల పాలనకన్నా దుర్మార్గంగా కాంగ్రెస్ సరారు వ్యవహరిస్తున్నది. ప్రచారంలో ఓ మాట, అధికారంలోకి వచ్చాక మరోమాట మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి రెండు నాలల వైఖరి యువతకు అర్థమైంది' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపిన ఉద్యోగార్థులపై ప్రభుత్వం వ్యవహరించిన తీరును, నిరుద్యోగుల అక్రమ అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఉద్యోగాల భర్తీ, గ్రూప్స్ నోటిఫికేషన్ల సమస్యల పరిష్కారం, జాబ్ క్యాలెండర్ వంటి అంశాలపై టీజీపీఎస్సీ వద్ద శాంతియుతంగా నిరసన తెలిపిన నిరుద్యోగ, విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గమని, యువతను కాంగ్రెస్ నమ్మించి మోసం చేసిందని, ఇది నయవంచక సర్కారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌కు యువతపై ప్రేమ లేదని, నిరుద్యోగులంటే అసలే గౌరవం లేదని విమర్శించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఉద్యోగార్థులు, విద్యార్థి సంఘాల నేతలను అరెస్ట్ చేయడం ఈ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శమని చెప్పారు. అక్రమంగా అరెస్టు చేసిన వారందరినీ బేషరతుగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇదే నిరుద్యోగులతో స్వయంగా రాహుల్‌గాంధీతో కాంగ్రెస్ మిలాఖత్‌లు ఏర్పాటు చేయించి అధికారంలోకి రాగానే వారిని అణచివేస్తున్నదని విమర్శించారు. ఎన్నికల ముందు భావోద్వేగాలు రెచ్చగొట్టి నిరుద్యోగులను వాడుకొని ఇప్పుడు వదిలేసిందని, న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరితే నోరు మెదపడం లేదని దుయ్యబట్టారు. ప్రజాపాలన పేరును పదేపదే వల్లెవేసే కాంగ్రెస్ సరారు యువకులు, విద్యార్థులకు కనీసం నిరసన తెలిపే అవకాశం కూడా ఇవ్వకుండా నియంతృత్వంతో వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. ఉద్యోగ నియామకాలు, జాబ్ క్యాలెండర్ విడుదలలో అట్టర్‌ఫ్లాప్ అయిన కాంగ్రెస్ ప్రభుత్వం, నిరుద్యోగులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ సరారును భూస్థాపితం చేయడం ఖాయమని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిరుద్యోగులకు బీఆర్ఎస్ పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066